RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 61, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 03 - జూన్ - 2026 , వెల రూ.5/-

## తెలంగాణ విజన్-2047 లక్ష్యం
# సాధించే దిశగా వెళ్తున్నాం

### మాది ప్రజలు ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం

- ★ సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం: సీఎం రేవంత్‌రెడ్డి
- ★ ఏ రాష్ట్రంలోనూ లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది
- ★ 'పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది' అని కాళోజీ అన్నారు
- ★ కాళోజీ స్ఫూర్తితో.. అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రహితం కోసం పని చేస్తున్నాం.



హైదరాబాద్: సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదని చెప్పారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2 లో

## ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా
# నిలబెట్టాలన్నదే నా కల



- రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం
- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం
- 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి

హైదరాబాద్: ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, మిగతా 2 లో



### ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్న కవిత
- అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్



### హైదరాబాద్‌లో సభ..

**జనసేనకు హైకోర్టులో చుక్కెదురు!**

- హౌస్ మోషన్ పిటిషన్‌ను తిరస్కరించిన న్యాయస్థానం
- సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించనున్న పవన్ కల్యాణ్
- హైదరాబాద్‌లో సభను తీవ్రంగా వ్యతిరేకించిన పార్టీలు
- దీంతో అనుమతి నిరాకరించిన పోలీసులు
- హైకోర్టును ఆశ్రయించిన జనసేన

హైదరాబాద్: హైదరాబాద్‌లో సభ పెట్టుకునేందుకు అనుమతించేలా తెలంగాణ పోలీసులకు ఆదేశాలివ్వాలంటూ హైకోర్టుకు వెళ్లిన జనసేన పార్టీకి మిగతా 2 లో



### 'ఎస్ఐఆర్'ను సీరియస్ గా తీసుకోవాలి..
## గొడ్డలి పార్టీతో జాగ్రత్త

- ★ ఎస్ఐఆర్‌ను నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ శ్రేణులకు చంద్రబాబు ఆదేశం
- ★ చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలంటూ ప్రత్యర్థి పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు
- ★ ఎస్ఐఆర్ ప్రక్రియలో మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో సమన్వయం ముఖ్యం అని సూచన

అమరావతి: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భవిష్యత్తులో నష్టపోతామని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు గట్టిగా దిశానిర్దేశం చేశారు. మిగతా 2 లో

## తెలంగాణలో పోటీ చేస్తాం..
# నేనే తిరుగుతా

### తెలంగాణ ప్రజలే అండగా నిలిచారు..

- తెలంగాణ ప్రజలే అండగా నిలిచారు..
- మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? : పవన్
- నాకు అధికారంపై ప్రేమ లేదు..
- బెదిరింపులకు లొంగే వాడిని కాదు..
- నిరూపణ అయితే స్వాధీనం చేసుకోండి..



హైదరాబాద్: "ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. మిగతా 2 లో

## విద్రోహ శక్తుల నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

### తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ కోసం 'కేసీఆర్ దళం' ఎల్లప్పుడూ ప్రజల గొంతుకగా నిలుస్తుంది

- 'అసమానతలు, అవమానాలు, అణిచివేతల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు జూన్ 2
- కేసీఆర్ నాయకత్వంలోనే పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి నాంది పడింది
- ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్: జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత, ఉద్యమ నాయకుడు మిగతా 2 లో

### విద్రోహ శక్తుల నుండి మన తెలంగాణను కాపాడుకుందాం



**జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రలోనే అద్భుతమైన రోజు అన్న కేటీఆర్**

తెలంగాణ ప్రగతి, ప్రజల సంక్షేమనే లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేసిందని వ్యాఖ్య

### "ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి"..
### ధర్నాకు అనుమతి నిరాకరణపై మమతా బెనర్జీ ఫైర్!


పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కోల్‌కతాలో తాను




చేపట్టబోయే ధర్నాను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి అంటూ పోలీసులకు బహిరంగంగా సవాల్ విసిరారు. మిగతా 2 లో

### దేశంలోనే 32,000 టన్నుల పసిడి..
## ఇళ్లలోని బంగారం రీసైకిల్ చేద్దాం

- ఇళ్లలో, ఆలయాల్లో ఉన్న బంగారాన్ని రీసైకిల్ చేయాలని ప్రధాని మోదీ పిలుపు
- బంగారం దిగుమతులు తగ్గించి విదేశీ మారక నిల్వలను కాపాడటమే లక్ష్యం
- ఒక శాతం బంగారం రీసైకిల్ చేసినా దిగుమతులు 30% తగ్గుతాయని నిపుణుల అంచనా



ఢిల్లీ: ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించేందుకు మిగతా 2 లో

## తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన చంద్రబాబు



అమరావతి: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినప్పటికీ,

### అధైర్యపడొద్దు.. అండగా ఉంటా
## అమరావతి రైతులతో వైఎస్ జగన్

### కూటమి ప్రభుత్వ ఆగడాలను అడ్డుకుంటాం

- మొదటి తీసుకున్న 50వేల ఎకరాలకే దిక్కులేదు ఇప్పుడు మళ్లీ 50వేల ఎకరాలు అంటున్నారు
- భూములు ఇవ్వని రైతుల్ని కూటమి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు గురి చేస్తోంది
- రైతుల్ని బలవంత పెట్టడం సరికాదు
- రైతుల అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకు వెళ్దాం



తాడేపల్లి: అమరావతి ప్రాంత రైతులకు అండగా ఉంటామని, కూటమి ప్రభుత్వ ఆగడాలను అడ్డుకుంటామని మిగతా 2 లో

### ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా
# నిలబెట్టాలన్నదే నా కల

మొదటి పేజి తరువాయి

2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నిలబెట్టాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దీనికి ప్రజల అండదండలు, సహకారం కావాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఆయన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎం జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రెండున్నరేళ్లలో అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పై అభిమానం చూపారని సీఎం రేవంత్ తెలిపారు. ఈ ఆదరణ తమ ప్రభుత్వంపై మరింత బాధ్యతను మోపిందన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని తరహాలో తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాచరిక ఆలోచనలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని వ్యాఖ్యానించారు. 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. 2047 విధాన పత్రంలో రైతులకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో 2.36 కోట్ల టన్నుల పంట దిగుబడులు రావడం గర్వకారణమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతుల నుంచి చివరి గింజ వరకూ కొంటామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగినట్లు వెల్లడించారు. తెలంగాణ హక్కుల సాధన కోసం అన్ని వేదికల్లో పోరాడుతున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్‌కు తిరిగి ప్రాణం పోస్తున్నామని పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. మరోవైపు తెలంగాణ మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందజేశామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలు రూ.10 వేల కోట్ల విలువైన ప్రయాణాలు సాగించారన్నారు. తెలంగాణ సాధన కోసం నిరుద్యోగ యువత పోరాటం చేసిందని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఉద్యోగ నియామక ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మరోవైపు పేదల జీవన స్థితిగతులు ఎలా ఉంటాయో తనకు తెలుసని తెలిపారు. అందుకే ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.20,400 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు. ఈ ఏడాది మూడున్న లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

### ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్‌పై
## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

హైదరాబాద్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజైన ఆగస్టు 6వ తేదీ లోపు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని తెలంగాణ రాష్ట్ర సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై 12 ఏళ్లు పూర్తయినప్పటికీ, స్వరాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన వెన్నెముకగా నిలిచిన జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ప్రభుత్వం ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం తీవ్ర విచారకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ప్రభుత్వం ఆగస్టు 6 లోపు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైతే, కనీసం తమ పార్టీకైనా అనుమతి ఇవ్వాలని, తామే స్వయంగా ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూనే, స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు, ఉద్యమకారులకు ఆమె ఘన నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సరైన గుర్తింపు, గౌరవం దక్కాలని ఆమె కోరారు. అలాగే జూలై 2వ తేదీ లోపు అమరవీరుల కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ డిమాండ్లను నెరవేర్చకపోతే, తమ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమ భాగస్వామ్య వేదికగా ఒక భారీ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా, పెద్ద ఎత్తున వంటా-వార్పు నిరసన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. అమరవీరుల త్యాగాలను మరవకుండా ఉద్యమ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించాలని హితవు పలికారు.

# తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే

మొదటి పేజి తరువాయి

తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటేనని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అభివృద్ధిలో ఒకదానితో ఒకటి పోటీ పడుతూ ముందుకు దూసుకుపోవాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో తెలుగు వారు మరెన్నో విజయాలను సాధించాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాలు ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా ఎదగాలని తన సందేశంలో పేర్కొన్నారు. ప్రతి తెలుగు కుటుంబం అభివృద్ధి ఫలాలను అందుకోవాలని, అత్యున్నత జీవన ప్రమాణాలను సాధించాలని ఆకాంక్షించారు. 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధన కోసం రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేస్తూ, తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్రోహ శక్తుల నుండి
## మన తెలంగాణను కాపాడుకుందాం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దాల తరబడి సాగిన వివక్ష, అవమానాలు, అణచివేతకు ముగింపు పలికిన జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రలోనే అత్యంత అద్భుతమైన రోజని ఆయన అభివర్ణించారు. అమరవీరుల త్యాగాలు, ఉమ్మడి ఆత్మగౌరవ పోరాటం వల్లే తెలంగాణ ప్రజలు విముక్తి సాధించారని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఉద్యమ కాలంలో వినిపించిన "తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో" అనే నినాదాన్ని ప్రస్తావిస్తూ.. 60 ఏళ్ల సుదీర్ఘ కలని నిజం చేయడంలో తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర రావు పోషించిన కీలక పాత్రను కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్ల పాటు సాగిన సుదీర్ఘ స్వరాష్ట్ర ఉద్యమంలో కానీ, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు కానీ, కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ఎల్లప్పుడూ తెలంగాణ ప్రగతి, ప్రజల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేసిందని స్పష్టం చేశారు. నేటికీ తమ పార్టీ ప్రజల గొంతుకగా నిలుస్తూ... తెలంగాణ అస్తిత్వానికి, ప్రగతికి ఒక రక్షణ కవచంలా నిలబడిందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన సాగుతున్న తరుణంలో ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు ఒక ప్రత్యేక పిలుపునిచ్చారు. ప్రాంత ప్రయోజనాల కోసం, ప్రజల సేవ కోసం ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త పునరంకితం కావాలని కోరారు. తెలంగాణను దెబ్బతీయాలని చూస్తున్న విద్రోహ, వ్యతిరేక శక్తుల నుండి మన రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ఈ ఆవిర్భావ దినోత్సవం సాక్షిగా మనమంతా మళ్లీ ఒకసారి ప్రతిజ్ఞ చేద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఈ సందర్భంగా ఆయన ఘన నివాళులర్పించారు.

### 'ఎస్ఐఆర్'ను సీరియస్ గా తీసుకోవాలి.. గొడ్డలి పార్టీతో జాగ్రత్త

అదే సమయంలో, 'గొడ్డలి పార్టీ' విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, 'చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలి' అంటూ ప్రత్యర్థి పార్టీని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, పరిశీలకుల కోసం నిర్వహించిన ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌లో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమం పార్టీ భవిష్యత్ కార్యాచరణకు, ప్రభుత్వ పనితీరుకు అద్దం పట్టేలా సాగింది.

ఎస్ఐఆర్‌పై నిర్లక్ష్యం వద్దు.. ప్రతి 20-25 ఏళ్లకు ఒకసారి జరిగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ అత్యంత కీలకమని చంద్రబాబు ఉద్ఘాటించారు. "ఏ ఎన్నికలకైనా ఓటర్ల జాబితానే పునాది. దీని ఆధారంగానే వ్యూహాలు, ప్రణాళికలు ఉంటాయి. జులై 14లోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ జరుగుతుంది. ఈ లోగా ఓట్ల చేర్పింపుల ప్రక్రియ పక్కాగా పూర్తి కావాలి. మన ఓట్లు ఉన్నాయా, లేవా అని నిరంతరం చూసుకోవాలి. ఎస్ఐఆర్‌ను ప్రతి ఒక్కరూ సీరియస్‌గా తీసుకోవాలి. ఈ ప్రక్రియను నేను ప్రతిరోజూ పర్యవేక్షిస్తాను" అని స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఏపీ ఓటర్లు తిరిగివచ్చి ఓటు వేయడం వల్లే కూటమి 164 స్థానాల్లో గెలిచిందని, ఈ స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.

'గొడ్డలి పార్టీ'తో జాగ్రత్త.. ప్రతిపక్షంపై విరుచుకుపడుతూ చంద్రబాబు తీవ్ర పదజాలం ఉపయోగించారు. "చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలి, లేకపోతే అది విషం చిమ్ముతుంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. గొడ్డలి పార్టీతో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. నేను ఎన్నో పోరాటాలు చేశాను కానీ, ఇలాంటి నీచులతో ఎప్పుడూ చేయలేదు" అని అన్నారు. మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేశారని, గట్టిగా కౌంటర్ ఇవ్వగానే తోక ముడిచారని విమర్శించారు. నంద్యాలలో వైఎస్ విగ్రహం తలను వైసీపీ కార్యకర్తే తొలగించాడని, పోలీసులు వేగంగా స్పందించకుంటే ఆ నెపం టీడీపీపై నెట్టేవారని ఆరోపించారు. వివేకా హత్య కేసు ఒక కేస్ స్టడీ అని, ఇలాంటి కుట్రపూరిత రాజకీయాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

మిత్రధర్మం మనకు తొలి పరీక్ష.... ప్రభుత్వంలోనే కాకుండా, పార్టీ కార్యక్రమాల్లోనూ మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో సంపూర్ణ సమన్వయం పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. "ఎన్నికలప్పుడు కలిసి, మిగతా రోజుల్లో పట్టించుకోకపోతే కుదరదు. ఎస్ఐఆర్ ప్రక్రియ మన సమన్వయానికి తొలి పరీక్ష. దీని కోసం మూడు పార్టీలతో కో-ఆర్డినేషన్ కమిటీ వేస్తాం. క్షేత్రస్థాయిలో కొన్నిచోట్ల మిత్రపక్షాలు లేకపోయినా, వారిని కలుపుకొని వెళ్లాలి. 2024 ఎన్నికల కంటే ఎక్కువగా వారితో కలిసి పనిచేయాలి. మిత్రధర్మాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్త పాటించాల్సిందే" అని ఆదేశించారు.

కార్యకర్తలే పార్టీకి బలం.. ఇంటింటికీ ప్రచారం

కార్యకర్తల సంక్షేమం, సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా, పిల్లల చదువు, నైపుణ్య శిక్షణ వంటి కార్యక్రమాలను వివరించారు. తాను అనుచరులను కాదని, సమర్థవంతమైన నాయకులను కోరుకుంటానని, అలాంటి నాయకత్వమే పార్టీకి బలమని అన్నారు. రాబోయే కార్యాచరణను ప్రకటిస్తూ.. "జులై 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు 45 రోజుల పాటు ఇంటింటి ప్రచారం చేపడతాం. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిద్దాం. ఈ ప్రచారంలో నేను కూడా పాల్గొంటాను. అందరం సైకిళ్లపై, వీలైతే ఈ-సైకిళ్లపై వెళ్లి ప్రజలను కలుద్దాం" అని పిలుపునిచ్చారు. పోలవరం ప్రాజెక్టును తిరిగి గాడిన పెట్టామని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో రాష్ట్రాభివృద్ధికి బాటలు వేశామని, ఈ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. నామినేటెడ్ పదవుల్లోనూ సామాజిక న్యాయం పాటిస్తామని హామీ ఇచ్చారు.

## తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నాం

హైదరాబాద్: సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదని చెప్పారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి ధన్యవాదాలు. 'పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది' అని కాళోజీ అన్నారు. కాళోజీ స్ఫూర్తితో.. అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రహితం కోసం పని చేస్తున్నాం. మాది ప్రజలు ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం. గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతమయ్యాం. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నాం. రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. న్యాయపరమైన సమస్యలు లేకుండా అత్యంత పారదర్శకంగా 67 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేశాం. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖలో ఉద్యోగాలకు మరిన్ని నోటిఫికేషన్లు వస్తాయి. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభించాం. ఈ ఏడాది అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో బ్రేక్‌ఫాస్ట్ పెడుతున్నాం. జూనియర్ కళాశాల విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం అమలు చేస్తాం. పేదలకు సొంతిళ్లు సాకారం అనేది మాటల్లో చెప్పలేనిది. పేదలను అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేయాలని నిర్ణయించాం. 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాం. రూ.22 వేల కోట్లతో పేదల ఇళ్ల కోసం ఖర్చు చేస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరంలోనూ 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేశాం. ఈసారి క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తాం. పేదలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్‌కార్డులు ఇచ్చాం." అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు.

### అధైర్యపడొద్దు.. అండగా ఉంటా
# అమరావతి రైతులతో వైఎస్ జగన్

తాడేపల్లి: అమరావతి ప్రాంత రైతులకు అండగా ఉంటామని, కూటమి ప్రభుత్వ ఆగడాలను అడ్డుకుంటామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. భూములు ఇవ్వని రైతుల్ని కూటమి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు గురి చేస్తోందంటూ అమరావతి రైతులు మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్రం కార్యాలయంలో వైఎస్ జగన్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీలో వైఎస్ జగన్.. అమరావతి రైతులకు ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వం దౌర్జన్యం చేస్తోంది..: రైతులు

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. భూములు ఇవ్వని వారిని ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందిపెడుతోంది. భూ సేకరణకు నోటిఫికేషన్లు ఇచ్చి దౌర్జన్యం చేస్తోంది. భూములు ఇవ్వని రైతుల పొలాల్లో దారుణాలకు పాల్పడుతున్నారు. డెవలప్‌మెంట్ పనులు పేరు చెప్పి మా పొలాలను ధ్వంసం చేస్తోంది. దేవాలయ భూముల్లో ఇప్పుడు ప్లాట్లు ఇస్తామంటున్నారు. దేవాలయ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. దేవాలయ భూముల రక్షణ విషయంలో మీరు తోడుగా ఉండాలి. ఇప్పుడు కడుతున్న స్టీల్ బ్రిడ్జి పూర్తిగా కుంగిపోయింది. ఈ గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ అవసరమే లేదు. కరకట్ట రోడ్డు విస్తరించుకుంటే సరిపోతుంది.దీనివల్ల ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుంది, రైతులకు ఇబ్బంది లేకుండా పోతుంది. ఉండవల్లికి సంబంధించి ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్, సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ జరుగలేదు.బలవంతంగా భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు.మా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై గట్టిగా గళం వినిపించాలి' అని కోరారు.

రైతుల్ని బలవంత పెట్టడం సరికాదు: వైఎస్ జగన్

అనంతరం, వైఎస్ జగన్ మాట్లాడుతూ..'రైతుల అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తాం. రైతులను బలవంతం పెట్టడం మంచిదికాదు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారు. రైతులకు సంతోష పెట్టేలా ఏదైనా జరగాలి. వారిని కష్ట పెట్టేలా చేయకూడదు. మొదటి తీసుకున్న 50వేల ఎకరాలకే దిక్కులేదు.

ఇప్పుడు మళ్లీ 50వేల ఎకరాలు అంటున్నారు. అందుకే ప్రత్యామ్నాయంగా మావిగన్‌ను సూచించాం. విజయవాడలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఉంది. అది ఉండి కూడా మరొక ఎయిర్‌పోర్టు అంటున్నారు. ఇప్పుడ అక్కడ పనులు కూడా జరుగుతున్నాయి. వచ్చే కొద్ది నెలల్లో పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. మచిలీపట్నంలో పోర్టు కూడా వచ్చింది. మన హయాంలో మొదలుపెట్టాం, నిధుల కొరతలేకుండా చూశాం. జాతీయ రహదారులు ఉన్నాయి, రైల్వే స్టేషన్లు ఉన్నాయి.కాని ఇవేమీ చంద్రబాబుకు పట్టదు. భవిష్యత్తులో కూడా రాజధాని అనేది లేకుండా చేస్తున్నారు.కనీస మౌలిక సదుపాయాల కల్పనకే ఎకరాకు రూ.2 కోట్లు ఖర్చు చేయాలి. జీవితమంతా రోడ్లు వేయడానికి, జీవితమంతా డ్రైనేజీ తవ్వడానికి, జీవితమంతా నీళ్లు ఇవ్వడానికి, జీవితమంతా కరెంటు ఇవ్వడానికే ఖర్చుపెట్టాలి. దాదాపు రెండు లక్షల కోట్లు దీనికోసమే ఖర్చు చేయాలి.రాజధానిలో భారీగా అవినీతి జరుగుతోంది. ఏది చూసినా స్కామే కనిపిస్తోంది. రాజధాని పేరుతో స్కాములు మీద స్కాములు చేస్తున్నారు. మావిగన్‌ను గ్రోత్ కారిడర్‌గా ప్రకటిస్తే చాలు వెంటనే అభివృద్ధి. 110 కి.మీ. అటు ఇటూ గ్రోత్ కారిడర్‌కు అటు ఇటూ.. ఈ డబ్బు పెడితే మొత్తం కారిడర్ అభివృద్ధి చెందుతుంది' అని వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో పోటీ చేస్తాం.. నేనే తిరుగుతా

హైదరాబాద్: "ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. ప్రతి సమస్య మీద మాట్లాడతాం. ప్రతి అన్యాయాన్ని ఎదుర్కొంటాం. నా తెలంగాణ భారతదేశంలో అంతర్భాగం. మీరు బెదిరిస్తే భయపడం. తెలంగాణను వ్యతిరేకించిన వారే పదవుల్లో కూర్చొన్నారు. వ్యతిరేకించినవారే ఎమ్మెల్యేలు అయ్యారు" అని పవన్‌కల్యాణ్ అన్నారు. తెలంగాణపై తనకు ఎంతో ప్రేమ ఉందని, అది రాజకీయాలకు అతీతమైందని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ ప్రజలు తనకు ఎన్నోసార్లు అండగా నిలిచారన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. తనను బెదిరించిన వారికి హెచ్చరికలు జారీ చేశారు.

తెలంగాణ ప్రజలే అండగా నిలిచారు..

"ఈ మధ్యన కొందరు నన్ను హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావు.. ఇక్కడ నీకేం పని అని అడుగుతున్నారు. మీరెవరయ్యా నన్ను బెదిరించడానికి.. బెదిరించే వాళ్ల అయ్య జాగీరా తెలంగాణ. మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? నాపై దాడులు చేస్తామంటున్నారు కదా.. నాకు తెలంగాణలో బెదిరింపుల కన్నా ఆంధ్రాలోనే బెదిరింపులు ఎక్కువ. తెలంగాణ యువతకు అద్భుతమైన అవకాశాలు రావాలని కోరుకొనే వ్యక్తిని నేను. ఆంధ్రాలో నన్ను తిరగనివ్వం అంటే వారాహి అనుమతి ఇచ్చింది తెలంగాణ ప్రజలే. నాకు ఎన్నో ఏళ్లుగా తెలంగాణ ప్రజలు అండగా నిలిచారు. జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశాం"

నాకు అధికారంపై ప్రేమ లేదు..

"తెలంగాణలో పార్టీ బలోపేతం చేయాలని మా నేతలు చాలా సార్లు అడిగారు. ఆంధ్రాలోనే అధికారం కోరుకోని వాడిని. తెలంగాణలో అధికారం ఎందుకు కోరుతాను. నాకు అధికారంపై ప్రేమకాదు.. మార్పుపైనే ప్రేమ. తెలంగాణ ప్రజలకు ఆంధ్రాపై విద్వేషం లేదు. తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే ఒక్క ఏపీ వ్యక్తి కూడా ఇక్కడ ఉండేవారు కాదు. తెలంగాణ నలుమూలల నుంచి తిరిగిన వ్యక్తిని.. ఇప్పుడు నన్ను విమర్శించేవాళ్లు ఆదిలాబాద్ అడవుల్లో తిరగలేదు.. నేను తిరిగాను"

బెదిరింపులకు లొంగే వాడిని కాదు..

"నేను తెలంగాణకు వ్యతిరేకిని కాదు.. విభజించిన తీరుకు మాత్రమే వ్యతిరేకిని. సామాజిక తెలంగాణ రావాలని చెప్పి మరీ వచ్చాను. పార్లమెంటు తలుపులు మూసి విభజించిన తీరు తప్పని చెప్పా. తెలంగాణ వ్యతిరేకం అని వైఎస్ చెప్పినా, ఆయనకు ఊడిగం చేశారు. బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదు.. నేను ఇప్పటివరకు ఒక్క తెలంగాణ నాయుకుడిని కూడా ఒక్క మాట అనలేదు. నాకు రెచ్చగొట్టడం ఇష్టంలేదు.. ఎన్నోసార్లు తగ్గి ఉన్నా. గద్దర్ బతికున్న రోజుల్లో మీరంతా ఎక్కడ ఉన్నారు? గద్దర్ వచ్చి తనకు బండి కొనివ్వాలంటే రెండు రోజుల్లో కొనిచ్చాను. గద్దర్ బతికి ఉన్న రోజుల్లో ఆయనకు మీరు ఏం చేశారు?ఒక విశ్లేషకుడి వ్యాఖ్యల వల్ల గొడవ మొదలైంది. ఆ విశ్లేషకుడిపై కేసులు పెట్టిన విషయం నాకు మొదట్లో తెలియదు. నాకు తెలిశాక కేసులు వద్దు వదిలేయమని చెప్పా. ఆ తర్వాత ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్‌లు పెట్టి నన్ను తిట్టారు. తెలంగాణలో ప్రతి సమస్యకు ఆంధ్రావారే కారణమా"

నిరూపణ అయితే స్వాధీనం చేసుకోండి..

"ప్రత్యేక తెలంగాణ కోరుకున్న మర్రి చెన్నారెడ్డి వల్లే సినీ ఇండస్ట్రీ చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చింది. తెలుగు ప్రజలు 50 ఏళ్లు కలిసి ఉన్న రాజధాని.. హైదరాబాద్. తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా ఫర్వాలేదు. పాలకులు వేరు.. ప్రజలు వేరు.. పాలకులను తిట్టండి.. ప్రజలను కాదు. దేశంలో ఎన్నో ప్రాంతాల్లో తెలుగువారు ఉన్నారు. అక్కడకి ప్రజలు మన తెలుగు ప్రజల్ని పంపిస్తే మన పరిస్థితి ఏమిటి? నేను చెరువును ఆక్రమించుకున్నాననే ఆరోపణలు వచ్చాయి. సీఎం రేవంత్‌రెడ్డిగారికి చెబుతున్నా. ఒకవేళ నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, స్వాధీనం చేసుకోండి. కేసీఆర్.. బీఆర్ఎస్ పెట్టి.. ఏపీకి వచ్చినప్పుడు స్వాగతించాను. జనసేన మాజీ నేతలను బీఆర్ఎస్‌లోకి తీసుకున్నా స్వాగతించా. కేవలం 2వేల మందితో సభ పెట్టుకుంటామంటే అనుమతి ఇవ్వరా? విశ్లేషకులు ఇష్టానుసారం మాట్లాడినా మా అభిప్రాయం చెప్పకూడదా? ఇలాంటి విశ్లేషకుల వల్లే కమ్యూనిజం చచ్చిపోయింది"

## విద్రోహ శక్తుల నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

హైదరాబాద్: జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత, ఉద్యమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తెలంగాణ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అత్యంత భావోద్వేగ భరితమైన సందేశాన్ని ఇచ్చారు. దశాబ్దాల అణిచివేతపై సాగిన పోరాటాన్ని గుర్తు చేస్తూ.. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ కోసం 'కేసీఆర్ దళం' ఎల్లప్పుడూ ప్రజల గొంతుకగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధన వెనుక ఉన్న భావోద్వేగాలను, ఉద్యమ ప్రస్థానాన్ని కేసీఆర్ ఈ సందర్భంగా గట్టిగా పునరుద్ఘాటించారు. "అసమానతలు, అవమానాలు, అణిచివేతల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు జూన్ 2. అమరవీరుల త్యాగానికి, తెలంగాణలోని సబ్బండ వర్గాల ఆత్మగౌరవ పోరాటానికి ఫలితం దక్కి... 60 ఏళ్ల కల సాకారమైన శుభదినం ఇది" అని కేసీఆర్ పేర్కొన్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినదించి, తన ప్రాణాన్ని పణంగా పెట్టి, స్వరాష్ట్ర ఉద్యమాన్ని విజయ తీరాలకు చేర్చిన చారిత్రక సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి నాంది పడిందని చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ పోరులో కానీ, తొమ్మిదిన్నరేళ్ల తమ ప్రభుత్వ ప్రగతి హోరులో కానీ కేసీఆర్ దళమంతా కేవలం తెలంగాణ అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిందని స్పష్టం చేశారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణలో, ప్రజల సమస్యలను లేవనెత్తడంలో కేసీఆర్ దళం ఎప్పుడూ ప్రజల పక్షానే నిలబడుతుందని, మున్ముందూ పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రజలకు సేవ చేయడానికి మరొక్కసారి పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో.. "విద్రోహ శక్తుల నుండి మన తెలంగాణను కాపాడుకుందాం" అంటూ కేసీఆర్ ఇచ్చిన నినాదం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. చివరగా తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ. జై తెలంగాణ' అంటూ తన సందేశాన్ని ముగించారు.

### దేశంలోనే 32,000 టన్నుల పసిడి..
## ఇళ్లలోని బంగారం రీసైకిల్ చేద్దాం: ప్రధాని మోదీ పిలుపు

ఢిల్లీ: ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు ఒక కీలక పిలుపునిచ్చారు. కొత్తగా బంగారం దిగుమతి చేసుకునే బదులుగా ఇళ్లలో, దేవాలయాల్లో నిరుపయోగంగా ఉన్న బంగారాన్ని రీసైక్లింగ్ చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ విధానం ద్వారా బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రధాని అభిప్రాయపడ్డారు.

ఏటా బిలియన్ల డాలర్లను వెచ్చించి బంగారం దిగుమతి

భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉన్నప్పటికీ, దేశీయంగా ఉత్పత్తి చాలా స్వల్పం. ఈ కారణంగా ఏటా బిలియన్ల కొద్దీ డాలర్లను వెచ్చించి బంగారాన్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో మన దేశం సుమారు 72.4 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది. ఇది ముడి చమురు తర్వాత దేశ దిగుమతి బిల్లులో అతిపెద్దది. బంగారం దిగుమతులకు చెల్లింపులు యూఎస్ డాలర్లలో చేయాల్సి రావడం వల్ల, రూపాయి విలువపై ఒత్తిడి పెరిగి, కరెంట్ అకౌంట్ లోటు విస్తరిస్తోంది. ఈ సమస్యకు పరిష్కారంగానే ప్రధాని రీసైక్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారు. అంచనాల ప్రకారం ప్రస్తుతం దేశంలోని గృహాలు, దేవాలయాల్లో దాదాపు 30,000 నుంచి 32,000 టన్నుల బంగారం నిరుపయోగంగా ఉంది. ఈ పాత ఆభరణాలు, నాణేలు, మరియు ఇతర బంగారు వస్తువులను కరిగించి, శుద్ధి చేసి, 99.9% స్వచ్ఛమైన బంగారంగా మార్చవచ్చు. ఈ బంగారాన్ని తిరిగి కొత్త ఉత్పత్తుల తయారీకి ఉపయోగించడం వల్ల దిగుమతుల అవసరం తగ్గుతుంది.

పరిశ్రమ నిపుణులు సైతం ప్రధాని ప్రతిపాదనను సమర్థిస్తున్నారు. ముత్తూట్ ఎగ్జిమ్ సీఈఓ కీయూర్ షా అంచనా ప్రకారం దేశంలో ఉన్న మొత్తం బంగారంలో కేవలం 1% ఏటా రీసైక్లింగ్‌కు వచ్చినా, మన దిగుమతులు 25 నుంచి 30 శాతం వరకు తగ్గుతాయి. స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ పరిశోధన హెడ్ సంతోష్ మీనా మాట్లాడుతూ, వ్యవస్థీకృత రీసైక్లింగ్ విధానం విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించడమే కాకుండా వాణిజ్య లోటును నియంత్రించి, దేశాన్ని ఆత్మనిర్భర్ దిశగా నడిపిస్తుందని వివరించారు. ప్రధాని పిలుపును జ్యువెలరీ సంఘాలు స్వాగతించాయి. పాత బంగారాన్ని మార్చుకునే వారికి తక్కువ తరుగుతో కొత్త డిజైన్లు అందించే కార్యక్రమాలను ఇప్పటికే ప్రారంభించాయి. మరోవైపు బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఉండటంతో వివాహాలు, ఉన్నత విద్య వంటి అవసరాల కోసం పాత నగలను మార్చుకోవడం వినియోగదారులకు కూడా లాభదాయకంగా మారింది. మొత్తంమీద దిగుమతి చేసుకునే వినియోగదారుగా కాకుండా, దేశంలో ఉన్న వనరులనే సమర్థంగా వాడుకునే ఆర్థిక వ్యవస్థగా మారాలనేది ఈ పిలుపు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.

## భారత్‌లో ఎబోలా కేసులు లేవు.. కానీ!: కేంద్రం కీలక అడ్వైజరీ

ఢిల్లీ: భారతదేశంలో ఇప్పటివరకు ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయితే, కొన్ని ఆఫ్రికా దేశాల్లో ఈ వైరస్ వ్యాప్తి తీవ్రమవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రయాణికుల కోసం మార్గదర్శకాలను జారీ చేసింది. గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించిన వారు తమ ఆరోగ్యాన్ని స్వయంగా పర్యవేక్షించుకోవాలని సూచించింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినవారు స్వీయ నిర్బంధంలోకి వెళ్ళాలని సూచించింది. జ్వరం, తీవ్రమైన బలహీనత, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతునొప్పి, వాంతులు, విరేచనాలు, దద్దుర్లు లేదా కారణం లేకుండా రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరింది. ముందస్తు సమాచారంతో మీ ప్రాణాలను కాపాడుకోవడంతోపాటు వ్యాధి వ్యాప్తిని కూడా నిరోధించవచ్చని తెలిపింది. అధికారుల సాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్ 1075కు కాల్ చేయాలని సూచించింది. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డీఆర్‌సీ), ఉగాండా, దక్షిణ సూడాన్‌లలో కొత్త రకం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) మే 17న దీనిని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది. ఈ ప్రత్యేక వైరస్‌కు ప్రస్తుతం ఆమోదిత టీకాలు లేదా నిర్దిష్ట చికిత్సలు అందుబాటులో లేకపోవడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన పెంచుతోంది. ఈ పరిస్థితుల దృష్ట్యా భారత ప్రభుత్వం పలు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. డీఆర్‌సీ, ఉగాండా, దక్షిణ సూడాన్‌లకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని పౌరులకు సూచించింది. విమానాశ్రయాలు, ఓడరేవుల్లో ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల స్క్రీనింగ్‌ను కట్టుదిట్టం చేసింది. వ్యాధి లక్షణాలు ఉన్నవారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే ఎయిర్‌పోర్ట్ ఆరోగ్య అధికారులకు తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పరిస్థితిని సమీక్షించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి దేశంలో ఎలాంటి కేసులు లేనప్పటికీ, అంతర్జాతీయ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు ఆరోగ్య శాఖ వర్గాలు స్పష్టం చేశాయి.

## తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్.. పాత డిమాండ్‌ను కొత్తగా తెరపైకి తెచ్చిన విజయసాయిరెడ్డి

అమరావతి: తిరుపతి కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏటా కోట్లాది మంది భక్తులు సందర్శించే తిరుపతిలో రైల్వే సేవలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆయన ఒక విజ్ఞప్తి చేశారు. తిరుపతి కేంద్రంగా 'బాలాజీ రైల్వే డివిజన్' ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉందని విజయసాయిరెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని రైల్వే స్టేషన్లు... గుంతకల్, విజయవాడ, గుంటూరు, చెన్నై డివిజన్ల కింద ఉన్నాయని, దీనివల్ల అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. ఒకే ప్రాంతం నాలుగు డివిజన్ల పరిధిలో ఉండటం వల్ల ప్రయాణికుల నిర్వహణ, భద్రత, మౌలిక సదుపాయాల కల్పనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. 2024లోనే తిరుపతిని సుమారు 2.5 కోట్ల మంది భక్తులు సందర్శించారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న నగరానికి ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేస్తే, లక్షలాది మంది యాత్రికుల అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టవచ్చని సూచించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటైన నేపథ్యంలో, తిరుపతి డివిజన్ డిమాండ్‌ను కూడా పరిశీలించాలని ఆయన కోరారు.

## హైదరాబాద్‌లో సభ.. జనసేనకు హైకోర్టులో చుక్కెదురు!

హైదరాబాద్: హైదరాబాద్‌లో సభ పెట్టుకునేందుకు అనుమతించేలా తెలంగాణ పోలీసులకు ఆదేశాలివ్వాలంటూ హైకోర్టుకు వెళ్లిన జనసేన పార్టీకి చుక్కెదురైంది. ఈ మేరకు దాఖలు చేసిన హౌస్ మోషన్ పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన హైదరాబాద్‌లో సభ నిర్వహించ తలపెట్టిన విషయం తెలిసిందే. దీనికి పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఆ పార్టీ కోర్టును ఆశ్రయించింది. మరోవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈరోజు సాయంత్రం మీడియా సమావేశం నిర్వహిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. సభకు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో ఆయన పార్టీ నేతలతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించనున్నారు. కనీసం దీనికైనా అనుమతి ఇస్తారని ఆశిస్తున్నట్లు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నవని ర్యాళీ పేరిట సభ నిర్వహించాలని జనసేన నిర్ణయించింది. దీన్ని రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకించాయి. గతంలో పవన్ తెలంగాణపై అక్కసు వెళ్లగక్కారంటూ విమర్శలు గుప్పించాయి. అలాంటి వ్యక్తికి తెలంగాణపై సభ పెట్టుకునే హక్కు లేదని ధ్వజమెత్తాయి. అధికార కాంగ్రెస్ శ్రేణులు సైతం పవన్ నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. ఈ నేపథ్యంలో శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులు సభకు నిరాకరించినట్లు తెలుస్తోంది.

### "ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి"..
## ధర్నాకు అనుమతి నిరాకరణపై మమతా బెనర్జీ ఫైర్!

రాష్ట్రంలో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల తదనంతర హింసకు వ్యతిరేకంగా, అలాగే తన మేనల్లుడు, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిని నిరసిస్తూ మమతా బెనర్జీ ఒక భారీ నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చారు. అయితే ఈ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో దీదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా మేము కచ్చితంగా ధర్నా నిర్వహించి తీరుతాం. మీ చేతనైతే నన్ను అరెస్ట్ చేసుకోండి" అని సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో మమతా బెనర్జీ స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితులు మరింత దిగజారాయని, ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య బతుకుతున్నారని ఆమె ఆరోపించారు. పోలీసులు కావాలనే తమ టీఎంసీ పార్టీని బలహీనపరిచేందుకు, దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవలి ఎన్నికల తర్వాత తమ పార్టీకి చెందిన దాదాపు 12 మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడినా.. అది టీఎంసీని మరింత బలంగా పునర్నిర్మించడానికే ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తే.. ఈ పోరాటాన్ని దేశ రాజధాని ఢిల్లీకి సైతం తీసుకెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని మమతా బెనర్జీ హెచ్చరించారు.

# సిరికొండ గ్రామంలో వర్షపు నీరు చేరకుండా ముందస్తు చర్యలు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతి నిధి ) సిరికొండ గ్రామశీ లో గత వర్ష కాలం భారీ వర్షాలకు గ్రామంలోకి వరద నీరు వచ్చి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదురుకున్నారు అలా మల్లి జరగకుండా సర్పంచ్ మల్లెల సాయి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ముందస్తు రక్షణ చర్యలు చేపట్టారు. గ్రామంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా, వర్షపు నీరు సాఫీగా బయటకు వెళ్లేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. గ్రామ సర్పంచ్ మల్లెల సాయి చరణ్ స్వయంగా దగ్గరుండి ఈ పనులను పర్యవేక్షించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శోభన్, వార్డు సభ్యులు మురళి, రంజిత్, నర్సయ్య, కిషన్, తిరుపతి, పంచాయతీ కార్యదర్శి వినీల్, కరోబార్ ప్రవీణ్, గ్రామ యువత మరియు తదితరులు పాల్గొన్నారు.




# జేఈఈ అడ్వాన్స్డ్‌లో సత్తా చాటిన బానోత్ కార్తీక్‌కు ఘన సన్మానం


**ఆల్ ఇండియా ర్యాంక్ 225 సాధించిన బోనకల్ యువకుడు**

**కార్తీక్ సాధించిన విజయం బోనకల్ గ్రామానికి గర్వకారణం.**

**-గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ**



రాథోడ్, బోనకల్, జూన్ 2:బోనకల్ గ్రామానికి చెందిన ప్రతిభావంతుడైన విద్యార్థి బానోత్ కార్తీక్ జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మకమైన జేఈఈ అడ్వాన్స్డ్--2026 పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా ఎస్టి ర్యాంక్ 225 సాధించి గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచాడు.బోనకల్ గ్రామానికి చెందిన బానోతు మురళి -- పార్వతి దంపతుల కుమారుడు అయిన కార్తీక్, తన కృషి, పట్టుదలతో ఈ అరుదైన విజయాన్ని అందుకున్నాడు. ఇప్పటికే జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించిన ఆయన, అడ్వాన్స్డ్ పరీక్షలో కూడా అత్యుత్తమ ర్యాంకును కైవసం చేసుకుని ఐఐటీలో ప్రవేశానికి అర్హత పొందాడు.కార్తీక్ సాధించిన ఈ ఘన విజయాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అధ్యక్షత వహించగా, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్తీక్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో విశిష్ట ర్యాంకు సాధించడం గొప్ప విషయమని, కార్తీక్ విజయం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు కొనియాడారు.సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ, "కార్తీక్ సాధించిన విజయం బోనకల్ గ్రామానికి గర్వకారణం. అతని కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఇతర విద్యార్థులకు స్ఫూర్తినివ్వాలి" అన్నారు.కార్తీక్ మాట్లాడుతూ తన విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే కారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని తెలిపారు.గ్రామ ప్రజలు, బంధుమిత్రులు కార్తీక్‌కు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్తీక్ కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ పాలకవర్గం, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



Candidate's Details

JEE (Adv) Roll No. : 266169200
Name : BANOTHU KARTHIK
Date of Birth : 31/07/2008
Mobile Number : 6281996719
Sr. No. : R62309023145540

Marks Secured & Result:


| Subject | Paper 1 | Paper 2 |
| --- | --- | --- |
| Mathematics | 17 | 26 |
| Physics | 3 | 9 |
| Chemistry | 23 | 17 |
| Total Marks | 95 | |
| Positive Marks | 107 | |

| Rank List | Rank |
| --- | --- |
| CRL Rank | 27392 |
| ST Rank | 225 |

# రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి చేత పార్టీ నాయకులకు ఘన సన్మానం



హనుమకొండ జిల్లా ప్రతినిధి ( మౌళి ఆర్షం) నేటి శుభోదయ( జూన్ 2); అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులను మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ నాయకులను ఘనంగా సన్మానించారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షులు శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన హనుమకొండ లోని డీసీసీ భవనంలో తెలంగాణ రాష్ట్ర 13వ అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య , ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి , శ్రీ కె.ఆర్.నాగరాజు ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజు సారయ్య, పిసిసి సభ్యులు, ముఖ్య అతిథులుగా విచ్చేసి పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన సీనియర్ సిటిజెన్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించి గౌరవించారు. సన్మానం పొందిన వారిలో ప్రముఖ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శ్రీ రావుల నరసింహ రెడ్డి, తక్కళ్ళపల్లి అశోక్ రావు, గొట్టిముక్కుల రత్నాకర్ రెడ్డి, హనుమకొండ రాజేందర్, మహమూద్ అలీ, చిదిరాల సుధాకర్ రెడ్డి ఆత్మకూరు, నల్లతీగల ఎల్లయ్య గార్లు ఉన్నారు.ఈ వేడుకల్లో టీపీసీసీ ప్రతినిధులు, వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ప్యాక్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గాల ముఖ్య నాయకులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం..




# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి



నేటిశుభోదయ: తలకొండపల్లి: రాష్ట్రంలో పండుగ వాతావరణం, రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 2న జరుపుకుంటాం 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశపు 29వ రాష్ట్రంగా అధికారికంగా ఏర్పడింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తారు.తెలంగాణ ఏర్పాటుకు కారణం తెలంగాణ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాల పాటు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం చేశారు.ఉద్యోగాలు, నీటి వనరులు, నిధుల పంపకం, అభివృద్ధి వంటి విషయాల్లో అన్యాయం జరుగుతోందని భావించి ప్రత్యేక రాష్ట్రం కోరుకున్నారు.ముఖ్య ఉద్యమాలు 1969లో తొలి తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది.తర్వాత అనేక సంవత్సరాలు ప్రజా ఉద్యమాలు కొనసాగాయి.విద్యార్థులు,ఉద్యోగులు, రైతులు, రాజకీయ నాయకులు ఉద్యమంలో పాల్గొన్నారు.చివరకు భారత పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ఆమోదం పొందింది.ప్రముఖ నాయకులు తెలంగాణ ఉద్యమంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు,తెలంగాణ ఉద్యమకారులు, అన్ని సంఘాల నాయకులు,ముఖ్య పాత్ర పోషించారు.ఆయన నాయకత్వంలో ఉద్యమం వేగం పొందింది.అనంతరం సోనియాగాంధీ,కృషితో రాష్ట్రం ఏర్పడడానికి కారణమైంది.ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జాతీయ పతాక ఆవిష్కరణ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల ప్రదర్శనలు ప్రభుత్వ పురస్కారాల ప్రదానం తెలంగాణ సాంప్రదాయ కళల ప్రదర్శనలు తెలంగాణ ప్రత్యేకత రాజధాని: ప్రసిద్ధ పండుగలు:బతుకమ్మ,బోనాలు,ప్రధాన భాష:తెలుగు ఐటీ మరియు ఔషధ రంగాల్లో ప్రముఖ రాష్ట్రం తెలంగాణ,ప్రజలందరికీ మరొకసారి తెలంగాణ రాష్ట్ర విభవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి,అవాంఛ నరసింహ రాజు రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అంజయ్య గుప్తా, అజీమ్, జిల్లా నాయకులు రవీందర్ యాదవ్,పయ్యావుల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నయ్య,మీసేవ మల్లేష్, వార్డు నెంబర్ రాజేందర్,పోతుగంటి గణేష్,యాదయ్య, డిగ్రీ కృష్ణ,పోతగంటి సురేష్, బైండ్ల శేఖర్ పోతుగంటి రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



నిజామాబాద్ రూరల్ సిరికొండ,నేటి శుభోదయ ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరికొండ మండల తహసీల్దార్ కార్యాలయం లో అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది. తహశీల్దార్ రవీందర్ రావు జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కుల సంఘాల్లో వేడుకలు జరిగాయన్నారు.ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే మన అందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు.?రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, గ్రామాలను ప్రగతి పథంలో నడిపించడంలోనూ మండల యంత్రాంగం మరియు గ్రామ పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావంతో పనిచేసి సిరికొండ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరారు పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ గారు మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించి, సెల్యూట్ చేశారు. సందర్భంగా ఎస్సై రామకృష్ణ గారు మాట్లాడుతూ... దేశ రక్షణలో, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు."మహనీయుల త్యాగాల ఫలమే నేటి మన స్వేచ్ఛ. వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రక్షణ కల్పించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యం అని తెలిపారు అదేవిదంగా మండల పరిషత్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) మనోహర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఒకరికొకరు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు."అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, మన గ్రామాలను స్వయంసమృద్ధిగా మార్చుకోవడమే మనం వారికిచ్చే నిజమైన నివాళి." అని కొనియాడారు ఐకేపీలో సువర్ణ, డాక్టర్ అరవింద్, అటవీ శాఖలో నర్సింగరావు జాతీయ పతాకాలు ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు.



# బోనకల్ గ్రామపంచాయతీలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ**

**తెలంగాణ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి : సర్పంచ్ జ్యోతి కొండ**

**ఉత్సాహంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించిన గ్రామపంచాయతీ**



బోనకల్, జూన్ 02: బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ప్రజల సహకారంతో బోనకల్ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, వై సర్పంచి పోటు వెంకటేశ్వర్లు, యార్లగడ్డ రమేష్, తేలురి రమేష్, అంతటి స్వామి, మీసేవ కోటేశ్వరరావు, గంగుల పుల్లయ్య, గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు, అధికారులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, ఐకెపి సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాతో పాటు జాతీయ జెండాను ఆవిష్కరించారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ, రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలను స్మరించారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు హకీం, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, డాక్టర్ శ్రీహరి, విజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, చక్రపాణి, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కార్యక్రమాల వివరాలు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మంగళవారం (02-06-2026) పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.ఉదయం 8:30 గంటలకు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు.అనంతరం సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించనున్నారు. అలాగే తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించనున్నారు.కావున పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు , కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.



# పరకాల పట్టణాన్ని "ఎడ్యుకేషన్ హబ్ గా" తీర్చిదిద్దుతా:

**పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి:**



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి ఆర్షం నేటి శుభోదయ( జూన్ 2 ); హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలోని రాజుపేట యందు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు పరకాల పట్టణ కేంద్రంలోని రాజుపేట లో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.విద్యారంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,ఈ పాఠశాల ద్వారా స్థానిక విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు.నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా,సమయానికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. పరకాల సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్, పరకాల నగర పంచాయతీ చైర్మన్ సంతోష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ సంపత్, ఎస్ సి సెల్ రాష్ట్ర నాయకులు మడికొండ శ్రీను, మండల పార్టీ నాయకులు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పాలన**

**మంత్రి దామోదర రాజనర్సింహ**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం స్వయం సహాయక సంఘాలకు రూ.69.19 కోట్ల రుణాల పంపిణీ తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, ఆయా శాఖల కార్యక్రమాలు, సేవలపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం నలుగురు దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. 768 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.69.19 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. అలాగే ట్రాన్స్‌జెండర్‌లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.పీఎం శ్రీ పాఠశాలల్లో నిర్వహించిన వేసవి శిబిరాలలో విశిష్ట సేవలు అందించిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.అంతకుముందు ఐబీ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సిరికొండ మండలంలో ఘనంగా పంచాయతీ కార్యదర్శుల బదిలీల సన్మాన కార్యక్రమం



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతి నిధి )సిరికొండ, జూన్ 02:మండలంలోని పంచాయతీ కార్యదర్శుల బదిలీలలో భాగంగా ఈరోజు సిరికొండ మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న మరియు నూతనంగా విచ్చేసిన పంచాయతీ సెక్రెటరీలకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) మనోహర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.?ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా సిరికొండ మండలం నుండి ఇతర మండలాలకు బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులు రాహుల్, ప్రశాంత్, బొల్లి శేఖర్, జక్కు నికిత, కొండుక శ్రీధర్ గార్లను ఎంపీడీఓ మనోహర్ రెడ్డి శాలువాలు కప్పి, ఘనంగా సత్కరించి, సాదరంగా వీడ్కోలు పలికారు. మండలంలో వారు అందించిన సేవలను ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు.?అదేవిధంగా, ఇతర మండలాల నుండి సిరికొండ మండలానికి నూతనంగా బదిలీపై విచ్చేసిన పంచాయతీ కార్యదర్శులు మానస, విజయ్ గార్లకు ఎంపీడీఓ మరియు మండల సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.?ఈ సందర్భంగా ఎంపీడీఓ మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ:"ప్రభుత్వ ఉద్యోగాలలో బదిలీలు సహజమని, ఎక్కడ పనిచేసినా ప్రజలకు జవాబుదారీగా ఉంటూ గ్రామాల అభివృద్ధికి పునరంకితం కావాలి. సిరికొండ మండలంలో సేవలందించి బదిలీపై వెళ్తున్న సెక్రెటరీలు ఇక్కడ చూపిన చొరవను, పనితీరును కొత్త ప్రాంతాలలోనూ కొనసాగించి మంచి పేరు తెచ్చుకోవాలి. అలాగే నూతనంగా విచ్చేసిన కార్యదర్శులు మండల పరిధిలోని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో పనిచేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొని బదిలీ అయిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ అనేది కేవలం రాష్ట్రం కాదు వేలాది త్యాగాల ఫలితం బక్కని లక్ష్మమ్మ

**కల్వకోల్ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 02:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్వకోల్ గ్రామ పంచాయతీ వద్ద జాతీయ జెండా ఎగరవేసన కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ....తెలంగాణ అనేది కేవలం ఒక రాష్ట్రం కాదు...వేలాది త్యాగాల ఫలితం, ఆత్మగౌరవానికి ప్రతీక.అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ,వారి ఆశయ సాధనకు కట్టుబడి ముందుకు సాగుదాం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు




తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు విలేజ్ సెక్రటరీ వేణు, ఉపసర్పంచ్ జనార్దన్ గౌడ్, ఎర్ర భాను ప్రసాద్, బక్కని రవి మాదిగ, మాజీ ఉపసర్పంచ్ బొజ్జం చంద్రయ్య, అరడి వెంకటేష్, గుర్రంపల్లి మహేందర్, బొజ్జం శ్రీనివాస్, గుడెపు కుమార్, కొండని శేఖర్, బొజ్జం శివకుమార్, బక్కని రాజు, బక్కని అశోక్, బక్కని సుమన్, సాయిని మధు రెడ్డి, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయురాలు పుష్పరథం, విజయలక్ష్మి,గ్రామ పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం దేశపాగ నరసింహ

**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం**

**మహేశ్వరం మండలం నందు పల్లి సర్పంచ్ దేశపాగ నరసింహ**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 02:)తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని నందు పల్లి సర్పంచ్ దేశపాగ నరసింహ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మహేశ్వరం మండలంలోని నందు పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ దేశపాగ నరసింహ జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఆయన అన్నారు.వారి పోరాట స్ఫూర్తి వల్లే నేడు మనకు స్వరాష్ట్ర ఫలాలు అందుతున్నాయని, అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను సుభిక్షంగా తీర్చిదిద్దడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందిద

## మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 02:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 12 వ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్, పేయ్యాల దేవేందర్, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, మహేశ్వరం గ్రామ 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,11 వ వార్డ్ ఇంచార్జ్ గదగుటి జంగయ్య ముదిరాజ్,13 వ వార్డ్ ఇన్చార్జ్ అనిల్ నాయక్, 14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కాకి శివరామకృష్ణ ముదిరాజ్,గ్రామ ప్రచార కార్యదర్శి పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, పార్టీ నాయకులు మోతే యాదయ్య, మహమ్మద్ గౌస్, దుంపల ప్రకాష్ , బాలకృష్ణ,బిచ్చ నాయక్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## బోనకల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**జై బోలో తెలంగాణ' నినాదాలతో దద్దరిల్లిన బోనకల్ మండల కేంద్రం అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి..**




రాథోడ్, బోనకల్, జూన్ 02:బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ - ఆంధ్ర బోర్డర్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకున్నారు.అనంతరం ఖమ్మం బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధనలో ఆయన చేసిన కృషిని కొనియాడారు.తదుపరి బోనకల్ మండల కేంద్రంలో పార్టీ జెండాను ఎర్రగడ్డ రమేష్ ఎగురవేసారు , "జై బోలో తెలంగాణ" నినాదాలతో కార్యకర్తలు




ఉత్సాహంగా పాల్గొన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడంలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, పార ప్రసాద్, బంధం నాగేశ్వరరావు, గద్దె వెంకటేశ్వర్లు, గుండపనేని సుధాకర్ రావు, యార్లగడ్డ రమేష్, తేలూరి రమేష్, బానోతు రాజు నాయక్, సిహెచ్ శ్రీనివాస ప్రసాద్, గూగులోతు శ్రీను, షేక్ మేరా సాహెబ్, అంతటి రవి ప్రసాద్, మరిదు శేషు, గంగుల పుల్లయ్య, బాదావత్ గాంగు, ఒరుగు నరసింహారావు, చేబ్రోలు నాగరాజు, యోగి శ్రీనివాస్, టైగర్, పవన్, బానోతు సైదా, నాగరాజు, బానోతు మురళి, భూక్యా పవన్ , మరిదు శివ, యార్లగడ్డ శ్రీను, శివ సాయి, బాజీ శ్రీరామ్ మరియు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోనియా గాంధీ చారిత్రాత్మక నిర్ణయంతోనే తెలంగాణ సాకారం

**: రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వేడుకల్లో టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 02:)తెలంగాణ తల్లి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన మహేశ్వరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమరవీరుల త్యాగాలను, కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను స్మరించుకున్న నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించిన అధికారిక వేడుకల్లో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డిఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గుర్తించి, రాజకీయ లాభనష్టాలను పక్కన పెట్టి, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించిన 'తెలంగాణ తల్లి' మన సోనియా గాంధీ .ఎందరో అమరవీరుల బలిదానాలకు గౌరవాన్ని ఇస్తూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఆ చారిత్రాత్మక నిర్ణయం వల్లే ఈరోజు మనం స్వరాష్ట్రంలో ఆత్మగౌరవంతో పండగ జరుపుకుంటున్నాం.ఇందిరమ్మ రాజ్యంలో, ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు,సర్పంచులు,వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 02 నేటి శుభోదయ :నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్ మాట్లాడుతూ....తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు.తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకంగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.జర్నలిస్టులు ఎన్నో ఏండ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఆశగా ఎదురు చూస్తున్నామని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సైతం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మొదటగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిలకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆ తర్వాత జర్నలిస్టుల ఉద్యమ కార్యాచరణ ఉంటుందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,ఇళ్ల స్థలాలు వచ్చేవరకు జర్నలిస్టుల పోరాటాలు,ధర్నాలు నిరసనలు ఉంటాయని తెలిపారు.

అనంతరం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వాగ్మారే సుభాష్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.నిజామాబాద్ నగర జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం స్పందించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనియెడల ఇళ్ల స్థలాలు వచ్చేవరకు ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన నగర జర్నలిస్టులు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 02 నేటి శుభోదయ :నిజామాబాద్ నగర జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రధాన డిమాండ్ తో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిలను నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నగర జర్నలిస్టులు కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్ మాట్లాడుతూ....ఇళ్ల స్థలాల అంశంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి నీ కలిసి మొదట వినతి పత్రాన్ని అందజేశామన్నారు.సానుకూలంగా స్పందించి ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సంబంధిత ఆర్డీవోకు ఫోన్ చేసి తక్షణమే జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ స్థలం ఎక్కడైతే ఉందో చూడాలని ఆదేశించడం జరిగిందన్నారు.అనంతరం



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలవగా ఇళ్లస్థలాల అంశంపై క్షుణ్ణంగా చర్చించడం జరిగిందన్నారు.త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని నగరంలో ఎక్కడ ఇళ్లస్థలాలు లేవని అందుకోసం కేశపూర్,బర్దిపూర్ ప్రాంతాలలో ప్రభుత్వ స్థలం ఉంటే చూడాలని నిజామాబాద్ ఆర్డిఓ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు అని తెలిపారు.ఇళ్ల స్థలాల అంశంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సానుకూలంగా స్పందించినందుకు ప్రెస్ క్లబ్ కమిటీ తరపున నగర జర్నలిస్టుల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞత అభివందనాలు తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు జిల్లా ప్రజా ప్రతినిధులు కేఎల్ఆర్

**ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 02:)రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జాతీయజెండాను ఎగరేసిన శ్రీధర్ బాబు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్న ప్రభుత్వ పెద్దలు మంత్రితోపాటు జిల్లా ప్రజా ప్రతినిధులు సహా కేఎల్ఆర్ హాజరు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహా ప్రజా ప్రతినిధులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం సహా ఇంటింటికి ఉచిత విద్యుత్ సహా పేదలకు సన్నబియ్యం, రేషన్ కార్డులను అందిస్తున్నామని చెప్పారు. యువతకు ఉద్యోగ, ఉపాధి



కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ సహా అనేక పథకాలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు.ప్రభుత్వంపై భారం పడినా సంక్షేమం ఆగకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు సహా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీతో రంగారెడ్డి జిల్లా సహా మహేశ్వరం నియోజకవర్గం చిత్రపటం ప్రపంచ స్థాయిలో గుర్తింపు వస్తుందని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## కష్టమైన విధుల్లో మెరిసిన జానయ్యకు 'కఠిన సేవా పతకం'

**ఖమ్మం జిల్లా పోలీసు అధికారికి రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు ప్రతిష్ఠాత్మక పతకాలను ప్రకటించింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం చిన్నతండ గ్రామానికి చెందిన బానోత్ జానయ్య, పోలీసు ఇన్‌స్పెక్టర్‌కు "కఠిన సేవా పతకం" ప్రకటించడం జిల్లాకు గర్వకారణమైంది.అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వహించడం, ఉగ్రవాదం, నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో సేవలందించడం, ఏజెన్సీ ప్రాంతాల్లో ధైర్యసాహసాలతో విధులు నిర్వర్తించడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది.రెండువేల పద్నాలుగు బ్యాచ్‌కు చెందిన బానోత్ జానయ్య తన సేవా ప్రస్థానాన్ని ఉగ్రవాద వ్యతిరేక ప్రత్యేక దళంలో ప్రారంభించారు. అక్కడ సుమారు ఐదేళ్ల పాటు సమర్థవంతంగా పనిచేశారు. అనంతరం నక్సలిజం వ్యతిరేక ప్రత్యేక దళంలో సేవలందిస్తూ ప్రమాదకర ప్రాంతాల్లో విధులు నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రజల భద్రత కోసం కృషి చేశారు.విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావం ప్రదర్శిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో విశేష పాత్ర పోషించిన జానయ్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించింది. క్లిష్ట ప్రాంతాల్లో ఆయన చూపిన సమర్థత, బాధ్యతాయుతమైన పనితీరు కారణంగానే ఈ ప్రతిష్ఠాత్మక "కఠిన సేవా పతకం" వరించింది.జానయ్యకు ఈ గౌరవం దక్కడం పట్ల చిన్నతండ గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచర పోలీసు అధికారులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు

**: అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి- కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటుందని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాలలో అద్భుతంగా ప్రగతి సాధిస్తుందని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రాజకీయ నాయకత్వం ఆలోచనలు, కృషితో పాటు ఉద్యోగుల కృషి ఎంతో ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా సంక్షేమ పథకాలు చేరుతాయని, సంక్షేమ పథకాలను ఖమ్మం



జిల్లాలో పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గొప్ప చరిత్ర కలిగిన తెలంగాణ ప్రాంత అభివృద్ధికి మనమంతా పునరంకితం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భీమన్నపల్లి శంకర్ విగ్రహాన్ని సదాశివపేటలోని మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలన్న 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో సదాశివపేట పట్టణ 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో హాజరై తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తెలంగాణ ఆవిర్భావ లక్ష్యమని పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ తొలి అమరుడా నీకు జోహార్లు అంటూ ఆనాడు మొదటగా 1969 జనవరి 13న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి ఏర్పాటయ్యిందని, ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా పలువురు కలిసి తెలంగాణ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. 1969 జనవరి 24న మన సదాశివపేటలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపడంతో 14 మంది గాయపడ్డారు. ఈ ఘటనలో 17 ఏళ్ల విద్యార్థి భీమనపల్లి శంకర్, సారా కృష్ణలు తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని పులిమామిడి మమత గుర్తుచేశారు. వారి కుటుంబాలకు మన ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు.1969 తెలంగాణ ఉద్యమంలో భీమన్ పల్లి శంకర్ తొలి అమరుడిగా చరిత్రలో నిలిచాడన్నారు. వారి విగ్రహాన్ని మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. సి.ఎం.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని కోరుకుంటూ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ కమీషనర్, అధికారులు, అనధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వినోద్ రాథోడ్

**పడమటి తండా గ్రామపంచాయతీలో జెండా ఎగరవేసిన సర్పంచ్ వినోద్ రాథోడ్**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 2:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా లో సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని పడమటి తండా. సర్పంచ్ వినోద్ రాథోడ్ అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామంలో సర్పంచ్ వినోద్ రాథోడ్ జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నదని సర్పంచ్ వినోద్ రాథోడ్ చెప్పారు ఈ కార్యక్రమంలో పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్ ఉప సర్పంచ్ రాజు నాయక్ వార్డు సభ్యులు శ్రీను, బాబులాల్, తిరుపతి, బుజ్జి, సేవ్య, మరియు సెక్యూరిటీ సుభద్రాదేవి మరియు గ్రామ పెద్దలు లక్ష్మణ్,భాస్కర్,సురేష్, రవి,గోవింద్,బాబు మరియు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హరీశ్ రావు జన్మదినోత్సవం సందర్భంగా పాటల సీడీ ఆవిష్కరణ



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని యువ నాయకుడు వికాస్ రూపొందించిన ప్రత్యేక పాటల సీడీని మాజీ మంత్రి హరీశ్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, హరీశ్ రావు నాయకత్వం తెలంగాణ రాష్ట్రానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో హరీశ్ రావు కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ, నిబద్ధత రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర నిర్మాణం వరకు హరీశ్ రావు చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకుడిగా హరీశ్ రావు ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.

## పుచ్చకాయల శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయం

**సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్–గూడూరుపాడు లో ఘనంగా 20వ వర్ధంతి వేడుకలు**



ఖమ్మం , (గూడూరుపాడు) , నేటి శుభోదయ :::సీపీఐ సీనియర్ నాయకులు గూడూరుపాడు గ్రామ మాజీ సర్పంచ్, అమరజీవి కామ్రేడ్ పుచ్చకాయల శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయం అని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడు గ్రామంలోని ఆయన స్మారక స్తూపం వద్ద 20వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తో పాటు ఆయన తనయులు పుచ్చకాయల కమలాకర్, పుచ్చకాయల ప్రభాకర్ స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో దండి సురేష్ మాట్లాడుతూ పుచ్చకాయల శ్రీనివాసరావు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జీవితాంతం పోరాడిన నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడని కొనియాడారు.గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, కూలీలు, పేదలు ఎదుర్కొనే సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేసి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుండేవారని, పార్టీ బలోపేతం కోసం కూడా విశేషంగా కృషి చేశారని అన్నారు. ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో శ్రీనివాసరావు ఆశయాలు, విలువలు మరింత అవసరమని, యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవకు అంకితమవ్వాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ సమాజంలో మార్పు తీసుకురావడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని అన్నారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు పుచ్చకాయల శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు రామ్మూర్తి, గ్రామ కార్యదర్శి బండి సాయిరాం, సహాయ కార్యదర్శి దాసరి పున్నయ్య, గ్రామ నాయకులు ఎర్రబోయిన వెంకట నరసయ్య, పోదేటి అంజయ్య, కరణం పెద్ద ఉపేందర్, బండి మాధవరావు, ఎర్రబోయిన మధు గోగినపల్లి రామ్మూర్తి, అద్దంకి భాస్కర్, చల్లా నాగరాజు, సిద్ధినేని శేఖర్ , శీలం నాగార్జున, వెలుతురు పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకమును ఎగురవేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



ఖమ్మం , నేటి శుభోదయ ::: జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ పతాకమును ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈరోజు మనందరికీ ఎంతో పవిత్రమైన, చారిత్రాత్మకమైన రోజుఅని, దశాబ్దాల ఆకాంక్ష, ఎందరో వీరుల పోరాట ఫలితంగా సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. తెలంగాణ ప్రజల హృదయ స్పందనను అర్థం చేసుకుని, వారి చిరకాల స్వప్నాన్ని నిజం చేసిన ఘనత మన కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ఆనాటి యు పి ఎ చైర్ పర్సన్ సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం, పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ చేసిన అవిశ్రాంత పోరాటం వల్లే నేడు మనమంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో స్వేచ్ఛగా శ్వాస తీసుకుంటున్నాం. “నీళ్లు, నిధులు, నియామాలు” అనే నినాదంతో సాగిన ఈ సుదీర్ఘ పోరాటంలో, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ తెలంగాణ ప్రజల పక్షానే నిలిచింది.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను మనం ఎప్పటికీ మరువకూడదు. వారి త్యాగఫలితమే ఈరోజుప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను మనం ఎప్పటికీ మరువకూడదు. వారి త్యాగఫలితమే ఈరోజు మనం చూస్తున్న స్వయంపాలనా తెలంగాణ.ఆనాడు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ నేడు తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోంది. రైతులు, యువత, మహిళల అభ్యున్నతే ధ్యేయంగా మన ప్రభుత్వం ముందుకు సాగుతోంది.గత పదేళ్ల పాలనలో ఎదురైన ఆర్థిక ఇబ్బందులను, ప్రజాస్వామ్య ఆకాంక్షల అణచివేతను అధిగమించి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా బంగారు తెలంగాణను నిర్మించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని,తెలంగాణ ప్రజల భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేస్తూ అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు పరుస్తున్న ప్రభుత్వ రథ సారథులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సహచర మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపి మనం అందరం ప్రజాపాలన గావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని, అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గడప గడపకు వెళ్లి వివరించాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు.అదేవిధంగా మరోసారి తెలంగాణ అమరవీరులకు జోహార్లుఅర్పిస్తూ, ఖమ్మం జిల్లా ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని,జై హింద్! జై తెలంగాణ! అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్,తాజా మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర రావు,దుద్దుకూరి వేంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరు లక్ష్మీనరసింహారావు,కిలారు అనిల్ కుమార్,కల్వకుంట్ల గోపాల్,రామసహాయం హరిత రెడ్డి,దేవత్ శంకర్ నాయక్, కొట్టే రాజశేఖర్ జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ కమిటి మైనారిటీ అధ్యక్షులు షేక్ కైసర్ అబ్బాస్ భేగ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, కొట్టేముక్కల నాగేశ్వరరావు, విప్లవ కుమార్,ఆజ్గర్,నగర కాంగ్రెస్ నాయకులు కమతం రామకృష్ణ, సాధే శంకర్ ,పర్వత శ్రీనివాస్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, ఫజల్,కిలారు వెంకటరమణ,తిరుమలశెట్టి జయప్రకాశ్ నాయుడు, వసీం భాయ్, రమణ,యశ్వంత్,నాగేశ్వరరావు,వీరయ్య గౌడ్,కందుల శ్రీను,పుల్లారావు, బలుసు లక్ష్మీ, చల్లా ప్రతిభారెడ్డి, సుకన్య,అన్నపూర్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం : బండి రమేష్



కూకట్‌పల్లి, జూన్ 2 ( నేటిశుభోదయ)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమసమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బోయిన్‌పల్లి, బాలానగర్, మూసాపేట, అల్లాపూర్ ప్రాంతాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, సకల జనుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో దోచుకోవడం, దాచుకోవడం తరహాలో పాలన సాగిందని విమర్శించారు. ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండాగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేసే లక్ష్యంతో పెట్రోల్ బంకులు, సూపర్ మార్కెట్లు, బస్సుల కేటాయింపు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు. ప్రజాపాలనలో ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, సన్న బియ్యం పంపిణీ ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని చెప్పారు.రైతులకు రుణమాఫీతో పాటు బోనస్ అందించామని, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం ఫాబిసిటీ లో 33కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్యా నాయక్



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో.. 02.06.2026 మంగళవారం మహేశ్వరం పరిధి లోని ఫాబిసిటీ 33కేవీ విద్యుత్ ఉపకేంద్రములో 12.5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ని అలాగే ఫ్యూచర్ సిటీ లోని మీర్కాన్ పేట్ 33కేవీ విద్యుత్ ఉపకేంద్రం లో 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ల ను రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్య నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దాదాపు 3కోట్ల రూపాయల తో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటివల్ల ఫాబిసిటీ లోని పరిశ్రమలకు అలాగే ఫ్యూచర్ సిటీ లో ఏర్పాటు చేసే పరిశ్రమలకు నిరంతరమైన, నాణ్యమైన విద్యుత్ అందుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో రాజేంద్రనగర్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, డిఈ లు గోపాలకృష్ణ, భాస్కర్, ఏడిఈ లు రామలింగారెడ్డి, స్వాతి ఏఈ లు చక్రపాణి, వేణుగోపాలరెడ్డి, రవితేజ, నర్సింహారావు లు పాల్గొన్నారు.

## పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. – పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, పోలీస్ హెడ్ క్వాటర్స్ లో అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హోంగార్డు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఆవిర్భవదినాన్ని పురస్కరించుకొని మనం గ్రానైట్ అండ్ ట్రేడర్స్ మార్కర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వారి కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. సంఘం యొక్క గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరిస్తూ తెలంగాణ అమరవీరుల త్యాగాలను ఎన్నడు మర్చిపోము అంటూ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ తెలంగాణ తల్లికి జై తెలంగాణ అంటూ నినాదాలతో కదం తొక్కుతూ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్ తో పాటు గౌరవ అధ్యక్షులు ఉపేందర్, సంఘం అధ్యక్షుడు నూనావత్ కిషన్, ఉపాధ్యక్షులు నజీర్, పాషా, భద్రం, సెక్రెటరీ జానీ, ట్రెజరర్ ఆకుల సైదులు, నామల నరసింహారావు, కత్రం గిరి, గట్ల అంజయ్య ,పుట్ల రఘుబాబు, హనుమంతరావు, రాంబాబు,వడ్లకొండ శ్రీను, వీరబాబు పాల్గొనడం జరిగింది.

## స్వరాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారుడిగా గర్విస్తున్నా

**కప్పాటి పాండురంగారెడ్డి**

**అహింసాయుత మార్గంలో సాధించుకున్న తెలంగాణ**

**ఘనంగా 12వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...దేశ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, అహింసాయుత మార్గంలో, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోనే సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ చైర్మన్,టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుంటున్న తరుణంలో, మంగళవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన ఒక ఉద్యమకారుడిగా ఈ వేడుకల్లో భాగస్వామిని కావడం తనకు ఎంతో గర్వంగా ఉందంటూ ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ....ఉద్యమ ప్రస్థానంలో భాగస్వామ్యం గొప్ప అనుభూతి?”2001 ఏప్రిల్ 27న ఊపిరి పోసుకున్న తెలంగాణ రాష్ట్ర సమితి ( టిఆర్ఎస్) ద్వారా మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనే అవకాశం నాకు దక్కింది. కందుకూరు మండల మొట్టమొదటి పార్టీ కన్వీనర్‌గా, మండల అధ్యక్షుడిగా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్‌గా, రాజకీయ జేఏసీ అధికార ప్రతినిధిగా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఉద్యమ నాయకుడితో కలిసి నడిచే అరుదైన అవకాశం నాకు లభించింది.”?శాంతియుత పోరాటం: 14 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా, శాంతియుతంగా, అహింసా మార్గంలో సాగిన ఉద్యమం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది.ఎందరో అమరవీరుల ఆత్మబలిదానాలు, ఉద్యమకారుల పోరాటాలు అన్ని వర్గాల ప్రజల క్రియాశీలక భాగస్వామ్యం, రాజకీయ జేఏసీ ( జేఏసీ ) తోడ్పాటుతో తెలంగాణ ప్రజల దశాబ్దాల కల 2 జూన్ 2014న సాకారమైంది.ఉద్యమ కాలంలో ఎన్నో అవమానాలను, ఆటుపోట్లను, ఆర్థిక నష్టాలను, వ్యక్తిగత ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ... ప్రజల ఆశీర్వాదంతో, భగవంతుడి దయతో ఉద్యమకారుడిగా నిలదొక్కుకోగలిగానని పాండురంగారెడ్డి గుర్తుచేసుకున్నారు.స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సేవలు అందించే అవకాశం రావడం, నేడు ఈ 12వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గర్వంగా పాల్గొనడం తన జీవితంలోనే అత్యంత గొప్ప అనుభూతిని ఇచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

## గొల్లగూడెం రోడ్ లోని విలువైన ప్రభుత్వ స్థలాల కబ్జాలపై విచారణ జరిపించాలి

**: సిపిఎం నేతల డిమాండ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: వివిధ జిఓ ల పేరుతో ప్రభుత్వ స్థలాలను మాజీ, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, కొద్దిమంది నాయకులు చేసుకున్న అక్రమ క్రమబద్ధీకరణపై విచారణ జరిపించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. కాల్వల స్థలాలను, ఎన్ ఎస్ పి స్థలాలను, వివిధ రకాల ప్రభుత్వ స్థలాలను కొద్దిమంది కబ్జాలు చేస్తుంటే చోద్యం చూస్తున్న అధికారుల తీరు పట్ల తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. నగరంలో కోట్లు విలువచేసే ప్రభుత్వ స్థలాలను గుర్తించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం పార్టీ బృందం పరిశీలన సందర్భంగా పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన విద్యాశాఖ అధికారిణిగా బాధ్యతలు స్వీకరించిన డి. వసంతి

**జిల్లా కలెక్టర్ అంకిత్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న డీఈవో...**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నేటి శుభోదయ),భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణి గా శ్రీమతి డి. వాసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా విధులలో చేరిన జిల్లా విద్యా శాఖాధికారిణి వాసంతి ని జిల్లా విద్యాశాఖా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ డీ శంభు ప్రసాద్ కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా జిల్లా కలెక్టర్ కి మొక్కను అందజేశారు.జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని శ్రీమతి డి. వాసంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంలో ఖమ్మం నగర పాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.నగర పారిశుధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, పచ్చదనం పెంపు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నగర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమ వీరులకు నివాళులర్పించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# బాలుడి భవిష్యత్తును అంధకారం చేసిన వైద్యులు

**– వైద్యుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**– వికలాంగుడైన బాలునికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలి – బాలుని విద్యా, వైద్యం ఖర్చును ప్రభుత్వమే భరించాలి– ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సిపిఐ(ఎం) వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు**



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: బాలుని వందేళ్ల భవిష్యత్తును అంధకారం చేసిన వైద్యుల నిర్లక్ష్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, వికలాంగుడైన బాలుడు తలపంటి రుద్రాన్ష్ కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, బాలుని విద్యా, వైద్యం ఖర్చును ప్రభుత్వమే భరించాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సిపిఐ(ఎం) వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా వికలాంగుడిగా మారిన వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన తలపంటి సత్యకాంత్, రేణుక దంపతుల కుమారుడు రుద్రంష్ కుటుంబాన్ని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సిపిఐ(ఎం) వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, ఐద్వా వైరా రూరల్ మండలం అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్చిన బాలుడికి కాన్యులా అమర్చిన ప్రాంతంలో వాపు వచ్చిందని కుటుంబ సభ్యులు పలుమార్లు వైద్యులకు చెప్పినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన బాలుడి ఎడవ చేయ్యి తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రాణాలు పోసే డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన పసికందు వికలాంగుడిగా మారడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం, అధికారులు స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించడం తోపాటు, బాలునికి ఉచితంగా విద్యా, వైద్యం, కృత్రిమ అవయవాలు అందించాలని కోరారు. ప్రభుత్వ వైద్య సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సరైన విధానాన్ని అనుసరించాలని సిపిఐ(ఎం), అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి కి నివాళి అర్పించిన ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రులు పొన్నాల, ఎర్రబెల్లి, మహమూద్ అలీ



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యాన ఘనంగా వేడుకలు జరిగాయి.పార్టీ కేంద్ర కార్యాలయం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం జరిగిన వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టీ.రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ తెలంగాణ తల్లికి పుష్పాంజలి ఘటించి, జాతీయ జెండా ఎగురవేశారు.ఆ తర్వాత ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ రెండు పాటలను ఆవిష్కరించారు, నలుగురు మహిళలు జానపద గీతాలను ఆలపించారు, కేటీఆర్, మాజీ మంత్రి మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, పొన్నాల లక్ష్మయ్య,ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పార్టీ నాయకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, దేవీప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్,అయాచితం శ్రీధర్, దూదిమెట్ల బాలరాజు యాదవ్,కోతి కిశోర్ గౌడ్, డాక్టర్ కురవ విజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు"అంటూ గులాబీ శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 02 నేటి శుభోదయ :తెలంగాణ రాష్ట్ర13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి,నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ....తెలంగాణ ప్రజల ఆకాంక్షను,ఎంతోమంది అమరవీరుల త్యాగాలను చూసి చలించిన తెలంగాణ సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీకి లాభమా నష్టమా అని ఆలోచన లేకుండా,తెలంగాణ రాష్ట్రం ఇస్తే రెండు తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ బలహీన పడుతుందని తెలిసినా కూడా తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగిందని,తెలంగాణ వచ్చిన తర్వాత గతంలో ఉన్న పాలకులు సొంత కుటుంబాలకు పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేదు అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిర ఇండ్లు గాని,ఫ్రీ బస్సు గానీ,ఆరోగ్యశ్రీ పరిమితి పెంచడం కానీ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గాని,500 వంటగ్యాస్ సిలిండర్ గాని అందించడం జరుగుతుంది అని,రాబోయే కాలంలో మళ్ళీ తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముందుకు వెళుతున్నారని వారి సారథ్యంలో కచ్చితంగా రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది అని రామకృష్ణ అన్నారు.తెలంగాణ ప్రజలందరికి నా హృదయపూర్వక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలుఈరోజు మనందరికీ ఎంతో గర్వకారణమైన రోజు.దశాబ్దాల పోరాటం,వందలాది మంది అమరవీరుల త్యాగాలు,కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలు నెరవేరిన రోజు.ఈ శుభసందర్భంగా మనం ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తుంచుకోవాలి.తెలంగాణ రాష్ట్రం అనేది కేవలం ఒక భౌగోళిక మార్పు కాదు;అది ఈ గడ్డపై ఉన్న ప్రతి ఒక్కరి ఆత్మగౌరవ ప్రతీక.

## అమరవీరుల త్యాగాలకు జోహార్లు

తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నటికీ మరువదు.వారి కుటుంబాలకు తోడుగా నిలవడం,వారి ఆశయాలను నెరవేర్చడమే మన ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత.

## సోనియా గాంధీ చారిత్రాత్మక నిర్ణయం

"రాజకీయ లాభనష్టాలను బేరీజు వేసుకోకుండా,తెలంగాణ ప్రజల ఆవేదనను ఆలకించి,ఇచ్చిన మాట నిలబెట్టుకున్న 'తెలంగాణ తల్లి' సోనియా గాంధీ."నాడు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయకపోతే,సోనియా గాంధీ దృఢ నిశ్చయంతో నిలబడకపోతే తెలంగాణ రాష్ట్ర కల సాకారమయ్యేదా అని ఈరోజు మనం ఆలోచించుకోవాలి.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణను ఇచ్చింది,ఇప్పుడు ఇచ్చిన హామీల ప్రకారం తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యతను కూడా తీసుకుంది.

## ప్రజా ప్రభుత్వం -- ప్రజల పాలన

గత పాలకులు తెలంగాణను ఒక కుటుంబ జాగీరుగా మార్చుకుంటే,నేడు మన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని "ప్రజా ప్రభుత్వంగా" మార్చింది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ తెచ్చాం.యువతకు ఉద్యోగాల కల్పన దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నాం.రైతు భరోసా,రుణమాఫీ ద్వారా అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాం.మన లక్ష్యం: బంగారు తెలంగాణ కాదు....'ప్రజల తెలంగాణ'మనకు కావలసింది కొందరి చేతుల్లో బందీ అయిన తెలంగాణ కాదు....ప్రతి పేదవాడికి సంక్షేమం అందే,ప్రతి యువకుడికి ఉద్యోగం లభించే,ప్రతి రైతు ముఖంలో నవ్వులు పూసే "నిజమైన ప్రజల తెలంగాణ".రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్య స్ఫూర్తితో,రాహుల్ గాంధీ నాయకత్వంలో,మన ముఖ్యమంత్రి నేతృత్వంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెడతామని ప్రమాణం చేస్తున్నాను.మరొక్కసారి మీ అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు!

## జై తెలంగాణ! జై హింద్! జై కాంగ్రెస్!

ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎఎంసి చైర్మన్ ముప్పాగంగారెడ్డి,జిల్లా కాంగ్రెస్ కోశాధికారి భక్తవత్సలం,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కౌడపు శరత్ కుమార్,రత్నాకర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గౌడ్,మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్రప్రసాద్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,బంటు బలరాం,కార్పొరేటర్ అన్వర్,ఎర్రం గంగాధర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీసాల సుధాకర్ రావు,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ సంఘం సాయిలు,జెండా గుడి చైర్మన్ లవంగ ప్రమోద్,మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష,స్వప్న,అపర్ణ,ఏయంసి డైరెక్టర్ రఘు,పూల శంకర్,అహ్మద్,ఆకుల మహేందర్,పుప్పాల రవి,రాజు గగన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఏన్కూరు, నేటి శుభోదయ:: ఏన్కూరు మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రమైన ఏన్కూర్ తో పాటు వివిధ పాఠశాలలు, గ్రామపంచాయతీ భవనాలు, రైతు వేదికల వద్ద జెండాలు ఎగరవేశారు. మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చి రామ్ నాయక్, పోలీస్ స్టేషన్లో ఎస్సై నారబోయిన సంధ్య, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శేషగిరిరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ పల్లి భాగ్యశ్రీ, సొసైటీ కార్యాలయంలో వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరావు, ఏవో కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ ధర్మారావు, మార్కెట్ సూపర్వైజర్లు అనుష, రామారావు, సొసైటీ డైరెక్టర్లు మాలోత్ భామ్ నా నాయక్, కొనకంచి వెంకటేశ్వర్లు, దోమల సామేలు, అమరనేని కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపీ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

ఖమ్మం, నేటి శుభోదయ ::: సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం నాయకుడు కూరాకుల గోపి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో గోపి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మరణం జర్నలిజం రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న గోపి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు గోపి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని నామ ప్రార్థించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట రాజుకీయ కమిటీ వైస్ చైర్మెన్ గా నూకల శ్రీనివాసరావు

**పలువురు అభినందనలు శుభాకాంక్షలు**



వైరా నేటి శుభోదయ: వైరా కు చెందిన రాష్ట్ర స్టేట్ కౌన్సిల్ మెంబెర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాస్ రావు నురాష్ట్ర రాజకియ పోలిటకల్ చైర్మెన్ గా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ హైదరాబాదులో సోమవారం నియామక పత్రం అందజేశారు . నూకల శ్రీనివాస్ రావు 10 సంవత్సరాలుగా ఆర్యవై శ్య లకు అండగా వుంటూ రాష్ట్రలో జిల్లా లో మండలం లో అనేక పదవులు చేపట్టి ముఖ్యం గా వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా గతంలో పని చేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విదంగా వాస వి డైమాండ్ క్లబ్ ముఖ్య సలహాదారుడుగా వుంటూ వాసవి డైమండ్ క్లబ్ ద్వారా నిరుపేద ఆర్యవైశ్య సోదరులకు సోదరీమణులకు సహాయ సహకారాలు అందించిటం లో వీరి పాత్ర ప్రముఖంగా వుంది. అధ్యక్షులుగా కిరాణా జాగిర్ మర్చంట్ అసోసియేషన్కు వీరు సేవలు అందించారు ప్రస్తుత ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి గా ఉన్నారు. ఇటువంటి సేవా మూర్తి కి ఇటువంటి పదవి లభించడం పట్ల పలువురు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అభినందనలు తెలియజేశారు అభినందనలు తెలియజేసిన వారిలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభనాయకులు పులిపాటి ప్రసాద్ ఆగిరి వెంకటేష్ పెండ్యాల విజయభాస్కర్ ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ మండపం రాష్ట్ర స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ నూకల ప్రసాదరావు శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరరావు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి ఎంద్రపుడి శివ శంకర్ వైరా ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కోశాధికారి మిట్టపల్లి వెంకటరమణ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ సెక్రెటరీ కొల్లా రాంబాబు వాసవి క్లబ్ డైమండ్ అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు పట్టణ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు కొణతాలపల్లి సుజిత్ కొణతాలపల్లి సుబ్బారావు కొ ణతాలపల్లి నగేష్ ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టపల్లి సత్యంబాబు గజ్జల కృష్ణమూర్తి కొదమూరి రవి , మిట్టపల్లి నాగేశ్వరరావు వనమా మల్లికార్జునరావు రాయల ప్రసాదరావు వజినేపల్లి చక్రవర్తి నాళ్ళ నాగేశ్వరరావు కొప్పురావూరి శబరీనాథ్ తదితరులు శుభాకాంక్షలు హర్షం ప్రకటించారు.

# పామాయిల్ తో అధిక లాభాలు పొందండి

**:వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం.**



ఏన్కూరు, నేటి శుభోదయ::రైతులు పామ్ ఆయిల్ సాగుతో అధిక లాభాలు పొందాలని ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్ అన్నారు. మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన రైతు వద్దబోయిన రమేష్ ఆరు ఎకరాల పొలంలో పామాయిల్ మొక్క నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. పామాయిల్ తో పాటు అంతర్ పంటలు వేసుకొని అధిక దికబడులు పొందాలని ఆయన కోరారు. పామాయిల్ కు మంచి రేటు ఉండటంతో రైతులు పామాయిల్ వైపు మొగ్గుచూపుతున్నారని ఆయన అన్నారు. పామాయిల్ మొక్కలకు ప్రభుత్వం 80 శాతం సబ్సిడీ ఇస్తుందని దీనిని రైతులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు, ఏఈఓ సైదులు పాల్గొన్నారు.

# వైరా లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీలో ఏమ్మెల్యే క్యాంపు ఆఫిసు నందు తెలంగాణ రాష్ట్ర విభవ దినోత్సవం జాతీయ జెండాను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో యూపీఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ ఇచ్చిన మాటను మాత్రం ఎన్నటికీ మరువలేదని .ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు దశాబ్దాలుగా చేసిన పోరాటాన్ని గౌరవిస్తూ, ఎన్నోఅవాంతరాలుఅనుమానాలుఅభ్యంతరాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగారని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు వైరా క్యాంప్ ఆఫీస్ లో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ కార్యాలయంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందే వరకు అసలైన నాయకత్వాన్ని ప్రదర్శించారు.కాంగ్రెస్ మాట తప్పదు... ప్రజలను మోసం చేయదు" అనే నమ్మకాన్ని దేశ ప్రజలకు తెలియజేసిన నాయకురాలు సోనియా గాంధీఅని తెలంగాణ ప్రజల గుండెల్లోఆమెపేరుచిరస్థాయిగానిలిచిపోయింది.ఇప్పుడు ప్రజాపాలనలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ భవిష్యత్తునుపునర్నిర్మిస్తోంది.దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన తెలంగాణకు మళ్లీ ఊపిరి పోస్తూ, ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశ చూపిస్తోంది. అని అన్నారు ఆవిర్భావ వేడుకలు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ కమిషనర్ రామచంద్రరావు మండల పార్టీ అధ్యక్షులు వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపామురళీకృష్ణ దొడ్డ పుల్లయ్య మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ టీ పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు మిట్టపల్లినాగి దార్నా రాజశేఖర్ మిట్టపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుంచం ఉంచి నివాళులు అర్పించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 02 నేటి శుభోదయ :మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ లో గల అమరవీరుల స్థూపం వద్ద నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పుష్పగుంచము ఉంచి అమరులకు ఘన నివాళులు అర్పించి అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు.

## పచ్చ రొట్టే విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా నేటి శుభోదయ.:వైరా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నందు శాసనసభసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పచ్చరొట్టె విత్తనాల పంపిణీల కార్యక్రమం నిర్వహించడశీ జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందనిపెట్టుబడి ఖర్చులు తగ్గించుకునేందుకు భూసారాన్ని పెంచుకునేందుకు పచ్చరొట్టె పంటల సాగు రైతుకు ఎంతో మేలు కలుగజేస్తాయని రసాయనకి ఎరువుల వాడకం తగ్గించుకోవచ్చని తెలియజేశారు ఈ విత్తనాలను వైరా మండలంలోని వైరా పూసలపాడు పాలడుగు సొసైటీల ద్వారా గ్రామాల వారిగా విత్తనాలను కూపన్ పద్ధతిలో ఏఈఓ ల చేత రైతులకు అందజేస్తారని సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణ మండల వ్యవసాయ అధికారి మయాన మంజుఖాన్ వ్యవసాయ విస్తరణ అధికారి మేడ. రాజేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ ముళ్లపాటి సీతారాములు దొడ్డ పుల్లయ్య వైరా సొసైటీ సీఈవో రామకృష్ణ సొసైటీ సిబ్బంది మరియు రైతులు ప్రజాప్రతినిధులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వనమా విశ్వేశ్వరరావు ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



వైరా నేటి శుభోదయ:తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నాయకులు మంగళవారం వైరాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాకప్పిఘనంగాసన్మానించారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూ వనమా విశ్వేశ్వరరావు భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల వెంకటేశ్వర్లు కౌన్సిలర్ దొంతేబోయిన వెంకటేశ్వర్లు, డాక్టర్ పెరుమళ్ళ కృష్ణమూర్తి ,మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, షేక్ లాల్ మహమ్మద్, కామినేని శ్రీనివాసరావు, అప్పాం సురేష్, సక్కుబాయి, దారేల్లి పవిత్ర కుమారి ,ఏదునూరి శ్రీనివాసరావు, భట్ట భద్రయ్య, వజినేపల్లి చక్రవర్తి, మరికంటి శివ,నూకల ప్రసాదు, కందుల ఓంకార్ ,నూకల వాసు, మిట్టపల్లి కిరణ్ కుమార్, పారు పల్లి నాగం, కోసూరి రామకృష్ణా,తిరుపతి శ్రీను, అయినాల కనకరత్నం,బండారు శ్రీను, దాసరి శ్రీనివాసరావు, మడుపల్లి కృష్ణా, వేముల రవి ,నల్లగొండ నాని ,నల్లమోతు లక్ష్మీనారాయణ, మన్యం సత్యానందం,మాదినేని లక్ష్మణ్, దొంతేబోయిన చింతయ్య. మాచర్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు

## నూకల శ్రీనివాసరావు కు సన్మానం



వైరా నేటి శుభోదయ:తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ గా వైరా కి చెందిన నూకల వాసు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు నూకల వాసును శాలువా కప్పి స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించారు .అనంతరం పలువురు మాట్లాడుతూ భవిష్యత్తులో నూకల వాసు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు బాణాల వెంకటేశ్వర్లు కౌన్సిలర్ దొంతేబోయిన వెంకటేశ్వర్లు, డాక్టర్ పెరుమళ్ళ కృష్ణమూర్తి ,మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, షేక్ లాల్ మహమ్మద్, కామినేని శ్రీనివాసరావు, అప్పాం సురేష్, సక్కుబాయి, దారేల్లి పవిత్ర కుమారి ,ఏదునూరి శ్రీనివాసరావు, భట్ట భద్రయ్య, వజినేపల్లి చక్రవర్తి, మరికంటి శివ,నూకల ప్రసాదు, కందుల ఓంకార్ ,నూకల వాసు, మిట్టపల్లి కిరణ్ కుమార్, పారు పల్లి నాగం, కోసూరి రామకృష్ణా,తిరుపతి శ్రీను, అయినాల కనకరత్నం,బండారు శ్రీను, దాసరి శ్రీనివాసరావు, మడుపల్లి కృష్ణా, వేముల రవి ,నల్లగొండ నాని ,నల్లమోతు లక్ష్మీనారాయణ, మన్యం సత్యానందం,మాదినేని లక్ష్మణరావు దొంతేబోయిన చింతయ్య. మాచర్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట రాజుకీయ కమిటీ వైస్ చైర్మెన్ గా నూకల శ్రీనివాసరావు

**పలువురు అభినందనలు శుభాకాంక్షలు**



వైరా నేటి శుభోదయ: వైరా కు చెందిన రాష్ట్ర స్టేట్ కౌన్సిల్ మెంబెర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాస్ రావు సురాష్ట్ర రాజకియ పోలీటకల్ చైర్మెన్ గా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ హైదరాబాదులో సోమవారం నియామక పత్రం అందజేశారు . నూకల శ్రీనివాస్ రావు 10 సంవత్సరాలుగా ఆర్యవై శ్య లకు అండగా వుంటూ రాష్ట్రలో జిల్లా లో మండలం లో అనేక పదవులు చేపట్టి ముఖ్యం గా వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా గతంలో పని చేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విదంగా వాస వి డైమండ్ క్లబ్ ముఖ్య సలహాదారుడుగా వుంటూ వాసవి డైమండ్ క్లబ్ ద్వారా నిరుపేద ఆర్యవైశ్య సోదరులకు సోదరీమణులకు సహాయ సహకారాలు అందించిటం లో వీరి పాత్ర ప్రముఖంగా వుంది. అధ్యక్షులుగా కిరాణా జాగిర్ మర్చంట్ అసోసియేషన్కు వీరు సేవలు అందించారు ప్రస్తుత ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి గా ఉన్నారు. ఇటువంటి సేవా మూర్తి కి ఇటువంటి పదవి లభించడం పట్ల పలువురు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అభినందనలు తెలియజేశారు అభినందనలు తెలియజేసిన వారిలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభనాయకులు పులిపాటి ప్రసాద్ ఆగిరి వెంకటేష్ పెండ్యాల విజయభాస్కర్ ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ మండపం రాష్ట్ర స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ నూకల ప్రసాదరావు శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరరావు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి ఎంద్రపుడి శివ శంకర్ వైరా ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కోశాధికారి మిట్టపల్లి వెంకటరమణ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ సెక్రెటరీ కొల్లా రాంబాబు వాసవి క్లబ్ డైమండ్ అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు పట్టణ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు కొణతాలపల్లి సుజిత్ కొణతాలపల్లి సుబ్బారావు కొ ణతాలపల్లి నగేష్ ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టపల్లి సత్యంబాబు గజ్జల కృష్ణమూర్తి కొదమూరి రవి , మిట్టపల్లి నాగేశ్వరరావు వనమా మల్లికార్జునరావు రాయల ప్రసాదరావు వజినేపల్లి చక్రవర్తి నాళ్ళ నాగేశ్వరరావు కొప్పురావూరి శబరీనాథ్ తదితరులు శుభాకాంక్షలు హర్షం ప్రకటించారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నేటి శుభోదయ),తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో మంగళవారం ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జూలూరుపాడు మండలానికి చెందిన యెల్లంకి కలావతి (జూలూరుపాడు), కేలోత్ బాలూ (సాయిరాం తండా), బడావత్ లలిత (గుండ్లరేవు), చిమట వెంకట నరసమ్మ (సంబునిగూడెం)లకు మంత్రి మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే 478 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.51.06 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. వ్యవసాయ యాంత్రికరణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు రూ.59.53 లక్షల విలువైన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వివిధ విద్యాసంస్థల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కళాప్రదర్శనలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రదర్శన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతకుముందు జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో తన క్యాంపు కార్యాలయం, ఐడీఓసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలే చౌదరికీ సరైన నివాళి

**- 10న కలెక్టరేట్ ముట్టడి - టి.వి.చౌదరి వర్ధంతి సభలో బాగం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా ఉద్యమనిర్మాణం, పోరాటాలే అమరులకు సరైన నివాళీ అని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సుదీర్ఘకాలం కమ్యూనిస్టుపార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, రైతు సంఘం రాష్ట్ర నేతగా టి.వి.చౌదరి ప్రజా ఉద్యమాలకు నేతృత్వం వహించారని ఆయన తెలిపారు. సి.పి.ఐ సీనియర్ నాయకులు టి.వి.చౌదరి 6వ వర్ధంతిసభ మంగళవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో జరిగింది. ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ కుటుంబం నుంచి వచ్చిన టి.వి. చౌదరి యువజన ఉద్యమంలో పనిచేశారని, ఖమ్మం తాలూకా కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శి ఖమ్మం జిల్లా బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి ఆయన కృషి చేశారన్నారు. చౌదరి కార్యదర్శిగా ఉన్నప్పుడు సి.పి.ఐ ఖమ్మం జిల్లాలో 9 కిగాను 4 శాసనసభస్థానాలు, 1 పార్లమెంట్ స్థానం గెలుపుతోపాటు రాజ్యసభస్థానంతో అతి పెద్ద పార్టీగా నిలిచిందని హేమంతరావు తెలిపారు. చౌదరి పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యనిచ్చారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల ఐక్యత పెరుగుతుందని పాలకుల విధానాల కారణంగా ప్రజా పోరాటాలు నిర్వర్తించాల్సిన అవసరం పెరుగుతుందన్నారు. సంపన్నుల సేవలో మునిగి తేలుతున్నమోడీ పాలన నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలొచ్చాయని సామాన్యులు బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరల పెరుగుదల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న రాష్ట్ర వ్యాపితంగా కలెక్టరేట్లను ముట్టడించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వర్ధంతిసభలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్రసమితిసభ్యులు ఎస్.కె. జానిమియా, మహిళసమాఖ్య నాయకులు పోటు కళావతి, బత్తినేని నీరజ తదితరులు పాల్గొన్నారు.అమరవీరు స్థూపం వద్ద ఘన నివాళీ 2 జూన్, ఖమ్మం: తెలంగాణ ఆవిర్భాదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పెవిలియన్ గ్రౌండ్ వద్దగల అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అనేకమంది త్యాగాలు చేశారని వారి ఆశయాల సాధనకోసం పునరంకితం కావాలని కోరారు. అమరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అమరులు కలలు కన్న తెలంగాణా మాత్రం సిద్ధించలేదన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణ ప్రజలను పాలకులు సంతృప్తి పర్చలేక పోతున్నారని సురేష్ తెలిపారు. తెలంగాణ అప్పుల తెలంగాణగా మారుతోందని ప్రజల సంక్షేమ విషయంలో పారదర్శకత లోపించిందన్నారు. స్వరాష్ట్రంలోను ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు తప్పవని ఆయన తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి తెలంగాణ అభివృద్ధి ప్రజా సంక్షేమంకోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు ఎస్.కె. జానిమియా, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, పగడాల మల్లే, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి,కౌన్సిలర్లు శ్రీనాథరెడ్డి, దండి శ్రీజా, జిల్లా కౌన్సిల్సభ్యులు తాటి నిర్మల, బోడా వీరన్న, జ్వాల నర్సింహారావు, నాయకులు మందా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి, : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు,ఆర్ డి ఓ,ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కూరకుల గోపి మృతి పట్ల మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, 'జనంసాక్షి' బ్యూరో ఇన్‌చార్జి, సీనియర్ జర్నలిస్ట్ కూరకుల గోపి ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం తీవ్ర ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గోపి మరణవార్త తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.జర్నలిజం రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గోపి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని, శోకసంతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్ట్ గోపి కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## దళిత కులానికి ఒక న్యాయం ఆధిపత్య భావజాలం కలిగిన కులాలకు ఒక న్యాయమా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 03,( నేటి శుభోదయ),భద్రాచలం పట్టణంలో సూపర్ బజార్ సెంటర్, రామాలయం దారిలో అక్రమ బెల్ట్ షాపులు ఉండడం వల్ల ప్రతిరోజు మద్యం బాబులతో బాటసారులు ఇబ్బందులు పడుతున్నారని సామాజిక ప్రజా ఉద్యమ నేత ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అలవాల పెరియార్ రాజా మాదిగ అన్నారు. గత వారం రోజుల క్రితం కుటుంబ పోషణ కోసం తన విధి నిర్వహణ చేస్తున్న దళిత కులానికి చెందిన వ్యక్తిని అకారణంగా, కులం పేరుతో అవమానిస్తూ దాడి చేయటం జరిగిందని అన్నారు. ఆ దారికి స్పందించి దాడి చేసిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పెట్టినందుకు పోలీస్ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. కేసు నమోదు చేయడంతో పాటు తక్షణమే అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ వారికి దొరక్కుండా తప్పించుకుంటూ తిరుగుతున్న సదరు వ్యక్తిని దళిత కులాల చెందిన వారు తప్పు చేస్తే వారి కుటుంబ సభ్యులను ఏ విధంగా స్టేషన్ తీసుకొచ్చి విచారిస్తారో, అదేవిధంగా దళితుడిపై కులం పేరుతో దూషించి దాడి చేసిన వ్యక్తి కుటుంబాన్ని కూడా విచారించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

## నిజామాబాద్ నగరంలో ఎండిన చెట్లు

**బిందెలతో నీరు పోసి నిరసన తెలిపిన బిఆర్ఎస్ లీడర్లు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 02 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలో డివైడర్లపై నాటినటువంటి మొక్కలను చూసి కేంద్ర ప్రభుత్వం నిజామాబాద్ మేయర్ నీ డిల్లీకి పిలిపించుకొని అవార్డుకూడా ఇచ్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గణేష్ బిగాల ఆధ్వర్యంలో 20కిలోమీటర్ల పైచిలుకు డివైడర్లలో మొక్కలు నాటడం జరిగింది.దానికి డ్రిప్ సిస్టమ్ ద్వారా నీటి వ్యవస్త కూడా కల్పించడం జరిగింది.అందుకే ది బెస్ట్ గ్రీన్ సిటీ అని అవార్డ్ వచ్చింది.కానీ ఈరోజు దానికి బిన్నంగా దాదాపు అన్ని ప్రాంతాల్లో చెట్లు ఎండిపోవడం జరిగింది.వేసవి కాలం కన్నా ముందే గణేష్ బిగాల హెచ్చరించినప్పటికీ ప్రస్తుత ఎమ్మెల్యే ధన్పాల్ పెద చెవిన పెట్టీ కనీసం పట్టించుకోలేదు.దాని పర్యవసనమే చెట్లు ఎండిపోవడం.ఇది చూసిన గణేష్ బిగాల,జీవన్ రెడ్డి,బాజీ రెడ్డి గోవర్ధన్,విజీ గౌడ్,బిఆర్ఎస్ కార్యకర్తలు చలించిపోయి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిందెలతో నీళ్లు తెచ్చి చెట్లకు పోసి నిరసన తెలపడం జరిగింది.కనీసం ఇప్పటికైనా ఈ ఎమ్మెల్యే పట్టించుకొని చెట్లను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో దండు నీతుకిరణ్ శేఖర్,సిర్ప రాజు,ప్రభాకర్ రెడ్డి,సత్య ప్రకాశ్,సుజిత్ సింగ్,నవీద్ ఇక్బాల్,మతీన్,జగత్ రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 02 నేటి శుభోదయ :తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల,జీవన్ రెడ్డి,బాజిరెడ్డి గోవర్ధన్,వీజీ గౌడ్ లు జాతీయ జెండా,పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం వినాయక్ నగర్‌లోని అమరవీరుల పార్క్‌కు చేరుకుని తెలంగాణ ఉద్యమ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని,వారి ఆశయాల సాధనకు కట్టుబడి ఉండాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాజిరెడ్డి జగన్,దండు నీతుకిరణ్ శేఖర్,సిర్ప రాజు,ప్రభాకర్ రెడ్డి,సత్య ప్రకాశ్,సుజిత్ సింగ్,నవీద్ ఇక్బాల్,మతీన్,జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన సింగరేణి ఒప్పంద కార్మికుని కుటుంబానికి 50 లక్షలబీమా.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 02,( నేటి శుభోదయ), మంగళవారం ఎస్టిపిపి లో జరిగిన ఒక కార్యక్రమం లో సింగరేణి ఒప్పంద కార్మికుని కుటుంబానికి 50 లక్షలబీమా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈడి సిహెచ్ చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేయాలి అన్న రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి యాజమాన్యం దేశంలో తొలిసారిగా 1.25 కోట్ల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని సింగరేణి సంస్థలో అమలు చేసింది. 2024లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుల చేతుల మీదుగా ప్రారంభమైన ఈ పథకం ఇప్పుడు దేశవ్యాప్తంగా బీమా రంగంలో ఒక విప్లవాత్మక చర్యగా మారిందన్నారు. బొగ్గు కంపెనీలతో పాటు, ఇతర సంస్థలు కూడా ఈ ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడానికి సింగరేణి సంస్థ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అంతేకాకుండా పొరుగు సేవల సిబ్బందికీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా 40 లక్షల రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పిస్తున్నారని తెలిపారు. ఎస్టీపీపీలో ఒప్పంద కార్మికుడిగా(డ్రైవర్ గా) పనిచేసే కంబాల రాజేష్ గత నవంబర్ లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతడు మరణించడానికి ఒక నెల ముందే పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో బ్యాంక్ ఖాతా తెరిచాడు. ఆ మరుసటి నెలలోనే రోడ్డు ప్రమాదంతో మృతి చెందగా.. ఆయన జీతం 25 వేలు ఉండటంతో బ్యాంక్ వారు రూ.50 లక్షల ప్రమాద బీమాను చెల్లించడం జరిగింది. దీంతో ఏడేళ్ల లోపు వయస్సున్న ఇద్దరు పిల్లలు, వారి జీవిత భాగస్వామి కి కొంత ఆసరాగా మారింది. ఇన్సురెన్స్ కంపని మరియు బ్యాంకు వారు సంయుక్తంగా సమగ్ర విచారణ జరిపి వారికీ చెందాల్సిన రూ.50 లక్షల ప్రమాద బీమా చెక్కు ను ఈ రోజు వారి కుటుంబం తరుపున డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కు అందించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం(పిసిఎస్, ఓ అండ్) మదన్మోహన్ , ఏజీఎం (పిసిఎస్ ) సూర్య నారాయణ రాజుగారు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎజీఎం ఖాలిద్ ఇస్మాయిల్ షేక్, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతుల, డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ అమరేశ్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ డిమాండ్.**

**అమరవీరుల స్తూపం వద్ద విప్లవ నివాళి అర్పించిన నాయకులు.**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 02 నేటి శుభోదయ :తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా)నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వినాయక నగర్ లో గల అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లయిన ఉద్యమ ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు.కానీ ఇప్పటికీ ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదన్నారు.నగరంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు,ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు.జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నారు.ప్రభుత్వ విద్య,వైద్య రంగాలను బలోపేతం చేయాలన్నారు.అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలన్నారు.వరి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలన్నారు.రైతులకు సరిపడా ఎరువులు అందేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు.కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు.మత విద్వేషాలను నియంత్రించి,లౌకిక ప్రజాస్వామ్య తెలంగాణను నిర్మించాలన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని,లేనిచో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కే.సంధ్యారాణి,పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు కే.గణేష్,టీయూసీఐ జిల్లా నాయకులు లింగం, కిరణ్, నాయకులుబీక్ సింగ్, విఠల్, అమూల్య, నితిన్, లక్ష్మీకాంత్, పద్మ, లక్ష్మీ, లలిత, రజియా, ఫాతిమా, దుర్గాప్రసాద్, గంగాధర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పాలన: మంత్రి దామోదర రాజనర్సింహ హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం స్వయం సహాయక సంఘాలకు రూ.69.19 కోట్ల రుణాల పంపిణీ తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి దామోదర రాజనర్సింహ, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి లు ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, ఆయా శాఖల కార్యక్రమాలు, సేవలపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం నలుగురు దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. 768 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.69.19 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. అలాగే ట్రాన్స్‌జెండర్‌లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.పీఎం శ్రీ పాఠశాలల్లో నిర్వహించిన వేసవి శిబిరాలలో విశిష్ట సేవలు అందించిన ప్రధానో పాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో

**పాల్గొన్న చైర్మన్ కృష్ణా నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య,**

**ఎందరో మహానుభావుల త్యాగాలు,**

**ఉద్యవజు స్ఫూర్తి ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 02:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో..

మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, మరియు వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ.

ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని వ్యవసాయ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ జాతీయ జెండాను ఎగరవేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నదని వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య చెప్పారు.

ఈ కార్యక్రమంలో...చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఏడిఏ సుధారాణి, మార్కెట్ కమిటీ సెక్రటరీ సుజాత, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వెంకట్ రెడ్డి, శివగల యాదయ్య, ప్రశాంత్, యుగంధర్ గౌడ్, అల్లే బిక్షపతి, సురేందర్, పుష్ప దర్శన్, మనలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్, టెంపుల్ చైర్మన్ అల్లె కుమార్, హాజీ బాబా తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం గులాబీమయం వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు

**భద్రాచలంలో ఈసారి బిఆర్ఎస్ జెండా రెపరెపలు : రావులపల్లి.కెసిఆర్ సారే మళ్ళీ రావాలి : మానే.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 02,( నేటి శుభోదయ ),భద్రాచలంలో నేడు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు గులాబీ దళం ప్రదర్శించిన భారీ శక్తికి అద్దం పట్టాయి.ఉద్యమ పురిటిగడ్డపై రెపరెపలాడిన గులాబీ జెండా, తెలంగాణ పోరాట పటిమను మరోసారి చాటిచెప్పింది. నిప్పులు చెరిగే నినాదాల తో కార్యకర్తలు హోరెత్తించగా, భద్రాద్రి వీధులన్నీ గులాబీమయంగా మారాయి. రాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ చూపిన తెగువను స్మరించుకుంటూ, నాయకులు కార్యకర్తలలో నూతనోత్సాహాన్ని నింపారు. ప్రతి అడుగులోనూ పోరాట వారసత్వాన్ని మోస్తున్న గులాబీ శ్రేణులు, తమ పట్టు ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు.అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటామని నాయకులు పదునైన శపథం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలిచే ఏకైక శక్తి బిఆర్ఎస్ అని ఈ వేడుకలు నిరూపించాయి.కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే, రాబోయే రాజకీయ పోరాటాలకు ఇక్కడే పునాది పడిందని అర్థమవుతోంది. నేటి ఈ సంబరాలు ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా, బిఆర్ఎస్ సత్తాను చాటిచెప్పాయి. ఉద్యమ కసి.. నాయకత్వం పట్ల నిబద్ధతతో భద్రాచలంలో బిఆర్ఎస్ శ్రేణులు సరికొత్త రికార్డు సృష్టించాయి

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భద్రాచలంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు

భద్రాచలం పట్టణంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద జాతీయ పతాకాన్ని బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ ఆవిష్కరించారు. అమరవీరుల స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో... ఉద్యమ నేత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మానే రామకృష్ణ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ రాష్ట్ర ఆవిర్భావం నెరవేర్చిన కేసీఆర్ ప్రజల హృదయాల్లో చెరగని స్థానం దక్కించుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చుడో, కెసిఆర్ సచ్చుడో అనే రీతిన ఆనాడు ఆయన చేసిన ఉద్యమ తీవ్రతను వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు కొట్లాడిన తీరు గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పటానికి ప్రాణ త్యాగాలు చేసిన అమరుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, బంగారు తెలంగాణ సాధనకు అందరు నడుం బిగించాలని సూచించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను గౌరవించకుండా ఈ రాష్ట్ర ప్రగతిని విస్మరించి, కాంగ్రెస్ నేతల బాగు కోసం పనిచేస్తుందని విమర్శించారు. ఢిల్లీ పెద్దల ప్రసన్నం కోసం, ఇక్కడి సంపద అంతా దోచి రేవంత్ రెడ్డి కట్టల కట్టల రూపాయలు ఢిల్లీకి పంపటమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. మళ్లీ కెసిఆర్ సారే రావాలని, ఆయనతోనే బంగారు తెలంగాణ సాధ్యమని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని... రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ... భద్రాచలంలో ఈసారి గులాబీ జెండా ఎగరటం ఖాయమని ఘంటాపదంగా చెప్పారు. అందుకోసం పార్టీ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకోసం మరో ఉద్యమం చేయాల్సిందేనని పిలుపునిచ్చారు. ప్రధానంగా యువత బాధ్యత ఎంతో ఉందని తెలియజేశారు. మహిళలు కూడా చేయి చేయి కలిపి రేవంత్ రెడ్డిని గద్దె దింపి సాగనంపే వరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు తిప్పన సిద్ధులు, మండల పార్టీ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ఆకోజు సునీల్ కుమార్, కొల్లం జయకు ప్రేమ్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, ఏడవ వార్డు సభ్యులు కావూరు గోపి, గోసుల శ్రీనివాస్, కావూరి సీతా మహాలక్ష్మి, పూజల లక్ష్మి, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి బీరబోయిన వెంకట నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు,

### భారస లో పలువురు చేరిక

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జి రావులపల్లి రాంప్రసాద్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు బిఆర్ఎస్ లో జాయిన్ అయ్యారు...ఎండి ముంతాజ్ రఫీ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, గోసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 8 కుటుంబాలు, రేపాక రోహిత్ ఆధ్వర్యంలో పదిమంది యువకులు పార్టీలో చేరారు.. వీరందరికీ రావులపల్లి రాంప్రసాద్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-అమరవీరులకు నివాళి.. -లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ పత్రాలు పంపిణీ : మంత్రి కొండా సురేఖ**

వరంగల్ ప్రతినిధి : జూన్ 02 (నేటి శుభోదయ)ఆరు దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దూసుకుపోతోందని రాష్ట్ర మంత్రి కొండ సురేఖ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆమెతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్, డి ఎఫ్ ఓ నిఖిత అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళు లర్పించారు.అనంతరం ఖుష్‌మహల్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పతాకావిష్కరణ చేసి జిల్లా ప్రగతి సందేశాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలను, స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి సన్మానించారు.సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఆస్తులు, ఆర్థిక సహాయం పంపిణీ చేశారు. అలాగే వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్, డీఎఫ్‌వో నిఖిత, అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులు పరిశీలించారు.

### స్వయం సహాయక సంఘాలకు రూ.12 కోట్ల బ్యాంక్ లింకేజీ

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పిడి మెప్మా విభాగం



ద్వారా 102 స్వయం సహాయక సంఘాలకు రూ.12 కోట్ల విలువైన బ్యాంక్ లింకేజీ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.డిఆర్డిఏ శాఖ ఆధ్వర్యంలో 4 బ్యాంక్ లింకేజీ చెక్కులను అందజేయడంతో పాటు, స్నేహ గ్రూపులకు 11 సైకిళ్లను పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లకు రూ.75 వేల చొప్పున మొత్తం 8 సబ్సిడీ చెక్కులను అందజేశారు.

### విద్య, పర్యావరణ రంగాల్లో ప్రతిభకు గుర్తింపు

డిఆర్డిఏ శాఖ ద్వారా వయోజన విద్యకు సంబంధించిన “ఉల్లాస్’ సర్టిఫికేట్లను లబ్ధిదారులకు అందజేశారు. కాలుష్య నియంత్రణ మండలి నిర్వహించిన సమ్మర్ క్యాంపుల్లో పర్యావరణ పరిరక్షణలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసా పత్రాలు బహుకరించారు.

### ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పత్రాల కేటాయింపు

ఇందిరమ్మ ఇండ్ల’ పథకం రెండవ విడతలో ఇద్దరు లబ్ధిదారులు,అలాగే, డబబుల్ బెడ్ రూములు ఒక్కరికి ప్లాట్ల పంపిణీ’లో ఒక్కరిని లబ్ధిదారునిగా ఎంపిక చేసి కేటాయింపు పత్రాలు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సందర్శించారు.ఈవేడుకలకు సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై ఘనంగా నిర్వహించారు.

### కలెక్టరేట్‌లో పతాకావిష్కరణ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వై.వి. గణేష్ మున్సిపల్ అధికారులు,వివిధ డివిజన్ మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**కేసీఆర్ ఒక్కడిగా పిడికిలి బిగించి**

**కొట్లాడి మందిని ఏకం చేసి సాధించినదే తెలంగాణ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం నందు జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆవిష్కరించారు.బీఆర్ఎస్ పతాకాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమానికి కేసీఆర్ పిడికిలి బిగించి గులాబీ జెండా ఎత్తారని సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చేందుకు కేసీఆర్ తో కలిసి నడిచామని అన్నారు. తెలంగాణ ఆకాంక్షను సాకారం చేసేందుకు పదవులకు అనేకసార్లు కేసీఆర్ త్యాగం చేశారని సబ్బండ వర్గాలు కేసీఆర్ తో కలిసి నడిచి పోరాటంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది అని గుర్తుచేశారు. ఆనాటి సమైక్య పాలకులు వల్ల తెలంగాణ అణిచివేతకు గురైందని ఖమ్మంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి లేదనే అపోహతో ఆనాడు కేసీఆర్ ను అరెస్ట్ చేసి ఖమ్మం తరలించారని ఆరోపించారు.ఖమ్మం జిల్లా జైలులో ప్రభుత్వ ఆసుపత్రిలో కేసీఆర్ ఉన్నప్పుడు ఆయనతో కలిసి ఉద్యమాన్ని ఖమ్మం జిల్లాలో నడిపింది ఒక్కటి రెండు పార్టీలు మాత్రమే అని పువ్వాడ అన్నారు. 2009లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమానికి భయపడి తెలంగాణ ప్రకటన చేసి మళ్లీ కుట్రలు పన్నారని తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా రైఫిల్ పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డి ఇవాళ అమరవీరులకు నివాళులు అర్పించడం గమనార్హం అన్నారు.ఇవాళ కాంగ్రెస్ పార్టీలో ఉన్న తెలంగాణ వ్యతిరేక శక్తులు ఆనాడు తెలంగాణను అణచివేయాలని కుట్రలు చేశారని కేసీఆర్ పాలనలో ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని తెలిపారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంగ్రెస్ నమ్మకద్రోహాన్ని ప్రజలకు వివరించినా కాంగ్రెస్ హామీలకు ప్రజలు ఆకర్షితులయ్యారని అధికారంలోకి వచ్చాకా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీలు, గ్యారంటీలను నెరవేర్చకుండా మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రస్తుతం నడుపుతుంది అసలు కాంగ్రెస్ నాయకులు కాదని విమర్శించారు.నాలుగు పార్టీలు మారిన రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని తెలంగాణ వస్తే 11 రోజులు పస్తులు ఉన్న పవన్ కళ్యాణ్ వచ్చి నవ నిర్మాణం చేస్తాననడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు.రెండు కళ్ల సిద్ధాంతంతో చంద్రబాబు నాయుడు ఆనాడు తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేశారని సీఎం రేవంత్ రెడ్డికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదంటే రేవంత్ గొప్పతనం అర్థం అవుతుందన్నారు. ఆనాడు మహారాష్ట్ర సీఎంతో చర్చించిన తెలంగాణ కోసం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారని కాంగ్రెస్ కుక్కమూతి పిందెలు కాళేశ్వరం ప్రాజెక్టు పై విషప్రచారం చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. కేసీఆర్ బీఆర్ఎస్ హయాంలో జరిగినంత ఖమ్మం జిల్లా అభివృద్ధి ఎప్పుడు ఎవరూ చేయలేదని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వం శ్రీరామరక్ష అని ఇది జెన్ జీ కాలం అని యువతకు పార్టీలో ప్రాధాన్యత కల్పిస్తాం నాయకత్వం ఇస్తాం యువత కోసం నేను సైతం పక్కకి జరిగేందుకు సిద్ధంగా ఉన్నానని పువ్వాడ అన్నారు. కేసీఆర్ హయాంలో మహిళలకూ 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు అసెంబ్లీలో తీర్మానం చేశారని మహిళలకు జాతీయ పార్టీలు అన్యాయం చేశాయని రాబోయే ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో యువతకు, ఉద్యమకారులకు అవకాశం ఇస్తామని ఖమ్మం కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,మాజీ నగర,మండల అధ్యక్షులు పగడాల నాగరాజు,వీరు నాయక్, మాజీ చైర్మన్లు కూరాకుల నాగభూషణం,గుండాల(ఆర్ జేసి) కృష్ణ, ఖమర్,బచ్చు విజయ్ కుమార్,నాయకులు గిరిబాబు మనీషా లక్ష్మి,ఉద్యమ నాయకులు ఉప్పల వెంకట రమణ,బొమ్మెర రామ్మూర్తి,తిరుమల్ రావు, తాజుద్దీన్ మాజీ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ,మక్బుల్,శీలంశెట్టి వీరభద్రం,నాగండ్ల కోటేశ్వరరావు,కూరాకుల వలరాజు,పసుమర్తి రామ్మోహన్,బుర్రి వెంకట్ కుమార్,బత్తుల మురళి,మాటేటి నాగేశ్వరరావు, పల్లా రోజ్ లీనా,బిక్కసాని ప్రశాంతి జస్వంత్,పగడాల శ్రీవిద్య,మహిళా నాయకురాలు కొల్లు పద్మ,షకీనా,ధనలక్ష్మి లీగల్ సెల్ నాయకులు సుగుణ రావు,కొత్త వెంకటేశ్వరరావు,సిరిపురపు సుదర్శన్,వెంకట అప్పారావు,రామారావు,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా




నేటి శుభోదయ హైదరాబాద్, జూన్ 2: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లిలోని హైదరాబాద్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి వసుంధర జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది చేసిన త్యాగాలు, బలిదానాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం తెలంగాణ అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సమర్థ అమలులో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సమన్వయ కృషి కీలక పాత్ర పోషించిందని తెలిపారు. అంతకుముందు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి వసుంధరతో పాటు కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రెజరీ శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల సాంస్కృతిక కళా రూపాల ప్రదర్శనలో భాగంగా తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ప్రత్యేక ఆహ్వానం మేరకు రవీంద్రభారతిలో జరిగిన మహిళా కవి సమ్మేళనం లో పాల్గొన్న సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు, ప్రముఖ కవి తెలంగాణ రుబాయిల సృష్టికర్త డా. ఏనుగు నరసింహ రెడ్డి xూూ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటూ ప్రముఖ కవయిత్రి ణతీ. రూప.(నేటి శుభోదయ):

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రసానికి ఘణసన్మానం
## గాంధీనగర్ గ్రామ సర్పంచ్ డా:ఇంజపెల్లి శ్రీనివాస్.






గాంధీనగర్,జూన్ 2(నేటి శుభోదయ):రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ,ప్రయివేటు రంగాలలో సేవలు అందించిన వారిని గుర్తించి సత్కరించు కోవడం అనాదిగ వస్తున్న ఆనవాయితీ అని గాంధీనగర్ గ్రామ సర్పంచ్ డా.ఇంజపెల్లి శ్రీనివాస్ తెలిపారు.అయితే గాంధీనగర్ గ్రామ సర్పంచ్ డా:ఇంజపెల్లి శ్రీనివాస్ మాత్రం అందరికంటే భిన్నంగా అలోచించి గ్రామ మూలాలను గుర్తు చేసుకొని. మంత్రసానితనం చేసిన తూముల భూమమ్మ మేడి పెల్లి ఈశ్వరమ్మల సేవలు గుర్తుచేసుకొని ఈశ్వమ్మ గత కొద్ది సంవత్సరాలక్రితమే స్వర్గస్థులవగా.తూముల భూమమ్మను రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ లో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి పిలిపించి భూమమ్మకు ఘణంగా సన్మానించి.ఆమె పాదాలకు నమస్కరించి ఆశీర్వాదమ్ తీసుకున్నారు.జెండా పండుగ కు హాజరైన ప్రజలు మాజీ ప్రజా ప్రతినిదులు.సర్పంచ్ ఆలోచన విధానానికి ముగ్దులై సర్పంచ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బరిగెల శోభ బిక్షపతి.పంచాయతీ కార్యదర్శి చంద్రగిరి రాకేష్.పాలక వర్గం సభ్యులు .ఇందిరమ్మ కమిటి సభ్యులు మాజీ ప్రజా ప్రతినిదులు గ్రామైక్య సంఘాలలీడర్లు సభ్యులు సిఏలు విఏఓలు అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు.గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ముక్కు నరసయ్యను సత్కరించిన
## మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ...




హైదరాబాద్,జూన్ 2(నేటి శుభోదయ):చైపర్సన్ అలైబలై ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి ఉద్యమకారులను మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ జ్ఞాపకను అందజేసి సన్మానించడం జరిగింది.సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ని సోహెబ్ హల్ లో హలైబలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మాజీ గవర్నర్ విద్యా నగర్ రావు, పీఎంలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఈటెల రాజేందర్ ముదిరాజ్,చింత సాంబ మూర్తి,పాశం




యాదగిరి,అతిరథ మహారధులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉద్యమకారులను,తెలంగాణ పోరాటంలో ముందుండి పోరాడిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో విధులు నిర్వహించిన ఉద్యోగులను సైతం సన్మానించడం జరిగింది.అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు,మాజీ ఉద్యోగి ముక్కు నరసయ్య సేవలను గుర్తించి జ్ఞాపకను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగిందని ఆయన సూచించారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
# ఘనంగా నిర్వహించిన రిహాబ్ బుద్ధ







### శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

ఖమ్మం,జూన్ 2(నేటి శుభోదయ):ఖమ్మం నగరంలోని జమ్మిబండ ప్రాంతంలో ఉన్న రిహాబ్ బుద్ధ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయని శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది అడ్వకేట్ బిచ్చాలా తిరుమలరావు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ప్రత్యేక అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర అభి వృద్ధి, ప్ర జా సంక్షేమం,ఆరోగ్య సేవల విస్తరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మోత్కూరి నారాయణరావు,సేవా భారతి ఖమ్మం అధ్యక్షులు రుద్ర ప్రదీప్,బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దార్ల శ్యామల మల్లేశ్వర్,బిజెపి త్రీ టౌన్ మండల్ అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ,బిజెపి వన్ టౌన్ మండల్ అధ్యక్షులు బంధం హనుమంతరావు,ఆర్.ఎం.పి నాయకులు హాజరై తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా శ్రీరక్ష హాస్పిటల్ సిబ్బంది,రిహాబ్ బుద్ధ సిబ్బంది,కేజీహెచ్ ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ సిబ్బంది,పలువురు ప్రముఖులు,సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని,ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



# గవర్నర్‌కు ప్రేమతో... దివ్యాంగురాలి ప్రత్యేక కానుక

తెలంగాణ అవతరణ వేడుకల్లో భావోద్వేగ సన్నివేశం.

అనుకోని కానుక..గవర్నర్‌ను కదిలించిన అభిమానం.

అభినందించి, ఆశీస్సులు అందజేసిన గవర్నర్ దంపతులు.




హైదరాబాద్,జూన్ 2(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు లోక్ భవన్‌లోని సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరుగుతున్న వేళ,అక్కడ చోటుచేసుకున్న ఓ హృద్యమైన ఘటన అందరి హృదయాలను తాకింది. అది ఓ దివ్యాంగురాలి అభిమానానికి, ఆత్మవిశ్వాసానికి,కళాప్రతిభకు ప్రతీకగా నిలిచిన అపురూప క్షణం.జీహెచ్ఎంసీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వైష్ణవి చిన్ననాటి నుంచే జీవిత సవాళ్లతో పోరాడుతోంది.అయితే శారీరక వైకల్యాన్ని ఆమె ఎన్నడూ తన కలలకు అడ్డంకిగా భావించలేదు.తన కాళ్లనే చేతులుగా మార్చుకుని చిత్రకళలో అసాధారణ నైపుణ్యాన్ని సాధించి,ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది.రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాపై ఉన్న అభిమానాన్ని ప్రత్యేకంగా వ్యక్తం చేయాలని వైష్ణవి నిర్ణయించుకుంది.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నర్ చిత్రపటాన్ని తన కాలి వేళ్లతో అద్భుతంగా చిత్రించింది. ఆ చిత్రాన్ని స్వయంగా గవర్నర్‌కు అందించాలన్న ఆమె కోరిక వేడుకల సందర్భంగా నెరవేరింది.గవర్నర్‌ను కలిసి తన కాలి వేళ్లతో గీసిన చిత్రాన్ని అందజేసిన వైష్ణవిని చూసి అక్కడున్న వారంతా భావోద్వేగానికి లోనయ్యారు.చిత్రాన్ని పరిశీలించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు భావోద్వేగానికి లోనయ్యారు.ఆమె ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.జీవితంలో ఎదురైన ప్రతికూల పరిస్థితులను అధిగమించి కళారంగంలో తనదైన ముద్ర వేస్తున్న వైష్ణవి సంకల్పాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా,ఆయన సతీమణి శ్రీమతి జానకి శుక్లా వైష్ణవిని ప్రత్యేకంగా సన్మానించి మెమెంటో, నగదు ప్రోత్సాహం అందజేశారు.ఆమెకు ఆశీస్సులు అందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఆ క్షణం కేవలం ఒక సన్మానం మాత్రమే కాదు..ప్రతిభకు శారీరక పరిమితులు అడ్డుకావని, సంకల్పం ముందు అవరోధాలు తలవంచుతాయని చాటిచెప్పిన స్ఫూర్తిదాయక సందేశం.గవర్నర్‌కు ప్రేమతో వైష్ణవి అందించిన ఆ చిత్రం కేవలం ఒక చిత్రం మాత్రమే కాదు,ఒక దివ్యాంగురాలి హృదయంలోని గౌరవం,అభిమానం,కృతజ్ఞత,ఆత్మవిశ్వాసం కలిసిన అపురూప భావోద్వేగ కానుక.

# మత్స్య సంక్షోభం

ఐసిఏఆర్-సిఎంఎఫ్ఆర్ఐ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రాష్ట్రంలోని సముద్ర మత్స్యరంగం తీవ్ర సంక్షోభం దిశగా ప్రయాణిస్తోంది. ఈ నివేదిక ప్రకారం 2025లో రాష్ట్రంలో సముద్ర చేపల ఉత్పత్తి 1.52 లక్షల టన్నులు మాత్రమే! ఇది 2024తో పోలిస్తే 13 శాతం, 2023తో పోలిస్తే 20 శాతం తగ్గుదల. 2022లో సుమారు 2.16 లక్షల టన్నుల వద్ద ఉన్న ఉత్పత్తి మూడేళ్లలోనే దాదాపు మూడో వంతు క్షీణించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కాకినాడ, విశాఖపట్నం వంటి హార్బర్లు చేపల వేటలో ఇప్పటికీ కీలకంగా ఉన్నప్పటికీ ఇక్కడ కూడా ఉత్పత్తి తగ్గుతోంది. ఈ నివేదిక ప్రకారం ఈ రెండు జిల్లాలలోనూ మోటరైజ్డ్ పడవల వేట 35 శాతం పడిపోయింది. ఆగస్టు -- అక్టోబర్ మధ్య ఐదు వారాలకు పైగా సముద్రంలోకి వెళ్లలేకపోయామని స్థానిక మత్స్యకారులు చెబుతుండగా, మరోవైపు భారీ మెకనైజ్డ్ బోట్లు, మల్టీ డే ట్రాలర్లతో డీప్ సీ ఫిషింగ్ అడ్డు, అదుపు లేకుండా సాగుతోంది. దీంతో చిన్న మత్స్యకారుల జీవనం కుదేలవుతోంది. అదే సమయంలో సముద్ర జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. 2024లో నమోదైన 404 సముద్ర జీవజాతులు 2025లో 371కు పడిపోయినట్లు నివేదిక పేర్కొంది. ఇండియన్ మాకరెల్ వంటి ప్రధాన చేపల మార్కెట్ లభ్యత (ల్యాండింగ్స్) కొన్ని సంవత్సరాలలోనే 32 వేల టన్నుల నుంచి 9 వేల టన్నులకు పడిపోయిందని నివేదికలో పేర్కొన్నారు. రిబ్బన్ ఫిష్ లభ్యత కూడా తగ్గుతోంది. శ్రీకాకుళం-విజయనగరం ప్రాంతంలో ఉత్పత్తి గణనీయంగా తగ్గుతోందని, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా జిల్లాల్లో వేట దినాలు తగ్గడంతో పాటు, కొన్ని రకాల చేపలు దొరకడం లేదని నివేదిక తెలపడం గమనార్హం. ఈ పరిణామాలను సముద్ర పర్యావరణ వ్యవస్థలో వస్తున్న మార్పులకు సంబంధించిన స్పష్టమైన హెచ్చరికగా భావించాలి. ఈ సంక్షోభాన్ని కేవలం తుఫానులు, వాతావరణ మార్పులతో మాత్రమే పరిమితం చేయలేం. తీర ప్రాంతంలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామికీకరణ, పోర్టులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఆక్వా పరిశ్రమలు, రసాయన కాలుష్యం, సముద్ర తీరాల ఆక్రమణ, మడ అడవుల విధ్వంసం ఇవన్నీ కలిసి తీర ప్రాంత పర్యావరణాన్ని, సముద్ర జీవవ్యవస్థను కుదేలు చేస్తున్నాయి. పోర్టుల కోసం జరిగే డ్రెడ్జింగ్ వల్ల చేపల గుడ్ల పెంపక ప్రాంతాలు నాశనమవుతున్నాయి. రసాయన పరిశ్రమలు, థర్మల్ ప్లాంట్ల నుంచి విడుదలయ్యే వేడి నీరు సముద్ర ఉష్ణోగ్రతలను పెంచి చేపల వలసలను మార్చేస్తోంది. ఆక్వా పరిశ్రమల రసాయన వ్యర్థాలు, యాంటీబయోటిక్స్ సముద్ర జలాల్లో కలవడం వల్ల తీర ప్రాంత జీవ వైవిధ్యంపై తీవ్రంగా ప్రభావం చూపుతోంది. ఇటీవల ఆలివ్‌రిడ్లే తాబేళ్ల పరిరక్షణ ఒక సవాల్‌గా మారిన విషయం తెలిసిందే. తాజాగా తెరమీదకు వచ్చి రేర్ ఎర్త్ మినరల్స్ తవ్వకాల ప్రతిపాదన కొత్త ప్రమాదాన్ని తీసుకువచ్చింది. ం



తీరంలో ఇల్మెనైట్, మోనజైట్ వంటి ఖనిజాల తవ్వకాలు ప్రారంభమైతే తీరప్రాంత ఇసుక సహజ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. అదే జరిగితే తీర ప్రాంతం వేగంగా క్షీణిస్తుందని పలు అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. మోనజైట్‌లో ఉండే థోరియం కారణంగా రేడియేషన్ ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందన్న ఆందోళనను పర్యావరణవేత్తలు వ్యక్తం చేస్తున్నారు. సముద్ర తీరాన్ని కేవలం కాసులు కురిపించే ప్రాంతంగా చూడటం సరికాదు. నిజానికి అది కోట్లాది మంది తీరప్రాంత ప్రజల జీవనాధారం, ఆహార భద్రతకు మూలం, ప్రకృతి సమతుల్యతకు అత్యంత కీలకమైన జీవవ్యవస్థ. కానీ బ్లూ ఎకానమీ' పోర్ట్ ఆధారిత వృద్ధి' 'రేర్ ఎర్త్ మినరల్స్' పేర్లతో చేపడుతున్న ప్రాజెక్టులు చివరకు కార్పొరేట్ల ఖజానాలను పెంచడానికే పరిమితమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అదాని ప్రదేశ్‌గా మారిందన్న విమర్శలు ఉన్నాయి. మత్స్యకారుల జీవన భద్రత, సముద్ర పర్యావరణ పరిరక్షణ, తీర జీవవైవిధ్య సంరక్షణను విస్మరించి వాణిజ్య ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తే మరిన్ని తీవ్ర పరిణామాలు చోటుచేసుకునే ప్రమాదం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కోవాలి. ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తూనే పర్యావరణ హిత విధానాలను అమలు చేయాలి. సముద్రాన్ని కాపాడటం అంటే కేవలం ప్రకృతిని కాదు. మత్స్యకారుల భవిష్యత్తును, తీర ప్రజల అస్తిత్వాన్ని, సమాజ ఆహార భద్రతను కాపాడటమే అన్న విషయాన్ని పాలకులు గుర్తించాల్సిన సమయం వచ్చింది.